నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com



డీఆర్ సీసీ కేంద్రం సామర్థ్యాన్ని పెంచాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ (డీఆర్ సీసీ)యందు పొడి చెత్త సామర్థ్యాన్ని పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అభిప్రాయ పడ్డారు.హనుమకొండలోని బాలసముద్రం లో గల కాంపోస్ట్ యార్డు లో బుధవారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి డీ ఆర్ సీసీ కేంద్రం తో పాటు కంపోస్టు యూనిట్, వర్మి కంపో స్టు తయారీ ప్రాంతం కోకా పిట్ యూనిట్ ను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ కేంద్రానికి ప్రతిరోజు ఒక టన్ను పొడి చెత్త చేరేలా చర్యలు తీసుకోవా లని స్వచ్ఛ ఆటో దారులు పొడి చెత్తను తప్పని సరిగా అందజేయాలని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను కమిషనర్ పరిశీలించారు. తడి చెత్త ను కంపోస్టు ఎరువుగా మార్చాలని అనంతరం వర్మి కంపోస్టు ఎరువు తయారు చేసే ప్రాంతం లో పర్యటించి ఎరువు తయారి విధానాన్ని అడిగి తెలుసుకు న్నారు. కోకా పిట్ యూనిట్ ను పరిశీలించి ప్రతి రోజూ ఉత్పత్తి అయ్యే కొబ్బరి ఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ లు అనిల్, సంప త్ రెడ్డి, వాప్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొ న్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే నియామకాలు చేపట్టాలి

నవతెలంగాణ- పర్వతగిరి

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే నియామకాలు చేపట్టాలని వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో గురువారం రిలే నిరాహార దీక్షలను మాదిగ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య ఆధ్వర్యంలో సింగారపు రమేష్ నల్ల కండువాలు కప్పి దీక్ష ప్రారంభించారు. ఈ దీక్షలో వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను చట్టబద్ధత చేయకముందే గ్రూపు వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ ఉద్యోగాల నియామకాలను చేపట్టడం మాదిగలకు తీరని అన్యాయం చేయడమేనని అన్నారు.అలాగే ఉద్యోగాలలో మా వాటా - మాకు వచ్చే విధంగా వర్గీకరణ చట్టబద్ధత చేసిన తర్వాతే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే మాలల ఎమ్మెల్యేలకు తలోగ్గి ఈ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగాలన్నీ మాలలు కొల్లగొడుతూ వర్గీకరణ అయినా కూడా మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నామని అన్నారు.అలాగే మంత్రి వర్గ విస్తరణలో సైతం మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. ఈ దీక్ష కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోట్ల కనకరాజు, మాదిగ మాదిగ ఐక్య సంఘం మండల అధ్యక్షులు బొట్ల భాస్కర్, జిల్లా అనిల్, చిన్నపెల్లి వెంకన్న, పసుల హరిప్రసాద్, అర్షం యాకయ్య, చల్ల రాజు, మునిగే శ్రీకాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని కొండాపురం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహ రించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాఠ శాల విచ్చేసి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించే తీరు ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరన్న మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉప కరిస్తాయన్నారు. ప్రతిరోజు పాఠాలు వినే విద్యార్థులు ఒకరోజు పాఠాలు బోధించడం సంతోషాన్ని కలిగించిం దన్నారు. విద్యార్థి దశ నుండే పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామలు, సురేష్ విజయ్‌కుమార్, వెంకన్న, ఉమ పాల్గొన్నారు.

బోరింగ్ ప్లాట్ ఫారం ను పునర్నిర్మించాలి

ఎంపీఓ పాక శ్రీనివాసులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్ పురం గ్రామపంచాయతీ పరిధిలోని హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న బోరింగ్ ప్లాట్ ఫారం పూర్తిగా పాడై పోయి అస్తవ్యస్తంగా తయారైందని ఇక్కడి వచ్చిన భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఎంపీఓ ను స్థానికులు కోరారు. ఈ నేపథ్యం లో గురువారం ఎంపీఓ పాక శ్రీనివాసులు సందర్శించి సమస్యను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి దివ్యకు వెంటనే బోరింగ్ ప్లాట్ ఫారం కు మరమ్మతు పనులు చేపట్టాలని ఆమెకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట జీ పీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

సిగరెట్ ఆరోగ్యానికి ఎంతో హానికరం

నవతెలంగాణ-పర్వతగిరి



నో స్మోకింగ్ డే సిగరెట్ ఆరోగ్యానికి ఎంతో హాని కలిగిస్తాయని యువ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ధరావత్ రాజేందర్ నాయక్ అన్నారు. యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మరియు సూపరిండెంట్ బానోత్ దేవిలాల్ ఆదేశాల మేరకు పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ మోడల్ జూనియర్ కళాశాల లో గురువారం నో స్మోకింగ్ డే, పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన మరియు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వారి యొక్క ప్రతిభను నైపుణ్యాన్ని ప్రదర్శించారు.అనంతరం వీరికి కళాశాల ఇన్చార్జి భవాని పాల్గొని ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడారు. స్మోక్స్ చేసేవారికి వివిధ వ్యాధుల రిస్క్ ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్ సార్ వేణుగోపాల్ సార్ సుమన్ పాల్గొన్నారు.

ఏనుమాముల మార్కెట్‌కు 3 రోజులు సెలవులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు రేపటి నుండి వరుసగా మూడు రోజులపాటు సెలవు ఉన్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి గుగులోతు రెడ్డి తెలిపారు. శుక్రవారం (రేపు) హెూలీ పండుగ సందర్భంగా, శనివారం దులండి పండగ, వారాంతపు యార్డు బందు, ఆదివారం వారాంతపు సెలవు సందర్భంగా వరుసగా మూడు రోజులపాటు సెలవులు ఉన్నట్లు కార్యదర్శి తెలిపారు. కాబట్టి రైతు సోదరులు సెలవు దినాలలో తమ పంట ఉత్పత్తులను మార్కెట్ కు తరలించి ఇబ్బందులు పడవద్దని కోరారు. తిరిగి ఈనెల 17న (సోమవారం) మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు పున ప్రారంభం జరుగుతాయని ఆయన తెలిపారు.


ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లిలోని శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా వర్ధన్నపేట మండలం నల్లబెల్లికి చెందిన కోట వెంకటేశ్వర్లు- కల్పన 15,116/-,మండలంలోని గోపనపల్లి కి చెందిన జన్ను యాకయ్య-సారమ్మ దంపతులు,గొల్లపల్లి యాదగిరి- కౌసల్య 5,116 /- అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు గురువారం తెలిపారు.

యువకుడు ఆత్మహత్య యత్నం..!

యువకుడిని కాపాడిన మట్టెవాడ పోలీసులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎల్లంబజారుకు చెందిన ఓ వ్యక్తి వ్యక్తిగత సమస్యలతో రెండు అంతస్తుల భవనం పైకి చేరుకొని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయ త్నించగా మట్టేవాడ పోలీసులు ఆ వ్యక్తిని కాపాడారు. వివరాలలోకి వెళితే వరంగల్ పట్టణంలోని ఎల్లం బజార్ కు చెందిన కట్టుకోజు శివకుమార్ అనే వ్యాపారి ఎల్లం బజార్ లోని ఆదర్శ వీధి గల మహబూబ పంచధన్ కాలేజీ ఎదురుగా ఉన్న రెండంతస్తుల బిల్డింగ్ పైకి వ్యక్తిగ త సమస్యలపై ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా స్థానికులు వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకున్న మట్టవాడ బ్లూ కోర్టు సిబ్బంది ఆ వ్యక్తిని బిల్డింగ్ పై నుంచి కిందికి దించి రక్షించి సురక్షితంగా తన కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు,స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. నగర ప్రజలు మట్టవాడ పోలీస్, ఫైర్ సిబ్బందిపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కులవివక్ష పై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రణయ్ హత్య కేసుపై కోర్టు తీర్పు హర్షనీయం

ఏప్రిల్ నెల మొత్తం పూలే, అంబేద్కర్ జనజాతరలు

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-కాశిబుగ్గ

శాస్త్ర సాంకేతిక రంగాలు వేగంగా అభివద్ధి చెందుతున్న నేటి ఆధునిక యుగంలో కూడా కుల వివక్ష, అంటరానితనం గ్రామాలలో ప్రత్యక్షంగా పట్టణాలలో పరోక్షంగా కొనసాగుతుందని ఈవివక్షపై ప్రతిఘటన పోరాటాలకు నేటి తరం సిద్ధం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం శివనగర్ లోని రఘునాథ్ భవన్ లో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్, ఆవుల ఉదయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కెవిపిఎస్ వరంగల్ జిల్లా స్థాయి సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించుకుని కుల వివక్షపై జరుపుతున్న ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేటికీ అనేక గ్రామాలలో దళితులకు గుడి ప్రవేశం లేదని, క్షవరం చేయకపోవడం, దసరా పండుగ సందర్భంగా జమ్మిఆకు తెంపారని దాడి చేయడం, హెూటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, ప్రభుత్వ పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వండితే తినకపోవడం, రచ్చబండ మీద కూర్చోనీయకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో దళితులకు ఇండ్లు అద్దెకు ఇవ్వడం లేదని అన్నారు. నేటికీ కులవివక్ష అంటరానితనం అనేక రూపాల్లో కొనసాగుతుందని వీటిని పారద్రోలడానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడం లేదన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కెవిపిఎస్ ప్రకటించి పూలే, అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడే ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. కులవివక్ష, అంటరానితనం కుల దురహంకార హత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ లాంటి వాటిని ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు రాజ్యాంగ హక్కులు చట్టాల అమలు కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులు అర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్లగొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మాదిరిగానే తీర్పులు ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ జిల్లాలో నేటికీ అనేక గ్రామాల లోని దేవాలయాల్లో కుల వివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కుల వివక్ష పై ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. కుల వివక్ష నిర్మూలనకు అన్ని పార్టీలు, సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం సహకరించాలన్నారు.



కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండడం మన దేశం యొక్కహీన స్థితికి అద్దం పడుతుందన్నారు. యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతలను పారద్రోలడానికి సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కేవీపీఎస్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన శాంతి భద్రతలపై సమీక్షించాలి

ఆ నలుగురికి కబ్జాలో వాటాలు

అధికారులారా..తస్మత్ జాగ్రత్త...

బాధితుల సమస్యల పరిష్కారానికై గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్

నవతెలంగాణ-నర్సంపేట

నియోజకవర్గంలో అదుపు తప్పిన శాంతి భద్రతలపై సమీక్షించాలని, బాధితుల సమస్యలను పరిష్కారానికి జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు,భూకబ్జాలు, అసమర్ధత, అరచాకాలు, దాడులు కొనసాగుతున్నాయన్నారు. సామాన్యుడు సమస్యలపై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వెళ్తె నిరాశే ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. ఇక్కడి పోలీసులకు చట్టాలపై ఏమాత్రం విలువ, గౌరవం లేదని, చైన్ పద్ధతిలో మాముళ్ల పర్వం కొనసాగుతున్నందునే ప్రజల ఫిర్యాదులు బుట్టదాఖలు అవుతున్నాయని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులతో పోలీసు, రెవిన్యూ, పోలీసులు కుమ్ముక్కైయినందునే పట్టణంలో భూకబ్జాలు, దాడులు కొనసాగుతుందన్నాయని విమర్శించారు. మాధన్నపేట రోడ్డులో జరిగిన సంఘటనకు అధికారులే బాధ్యతవహించాలన్నారు. గుగులోతు రామస్వామి నాయక్ అనేక దఫాలుగా ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోగా తనకు చెందిన భూమిని రక్షించుకొనేందుకు వెళ్తే అమయాక గిరిజనులపై కేసులు పెట్టి భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కోర్టు ఇచ్చిన స్టాటస్కో ఆర్డర్ ఈనె 13వరకు ఉన్నప్పటికీ సమయం ముగిసిందని అధికారులు చెప్పడం చట్టాలపై ఏమాత్రం గౌరవం ఉందో అర్ధమౌతుందన్నారు. అధికారులారా తస్మత్ జాగ్రత్త..కబ్జా దందాలలో మీరు ఇర్కున్నారు..అధికార పార్టీ నాయకుల చెప్పులు కారు మీరు..గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. అధికారం మారినంత మాత్రన భూములు మారవు అన్నారు. అసైండ్ భూమిలో కాంగ్రేస్ గుండాలు ఎలా



ప్లాట్లు చేస్తారు..మీరు ఎలా ఊర్కున్నారు అంటూ ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకుల కబ్జాలో అధికారులు కూడా వాటాదారులే అని రుజువు చేస్తుందన్నారు. నర్సంపేట పట్టణంలో 60 శాతం అసైండ్ భూములే ఉన్నాయని వీటిలో ఇండ్లు నిర్మించుకొన్న వారందరినీ వెళ్లకొడుతారా అన్నారు. సర్వే నెంబర్ 111లో 8వార్డులు ఉన్నాయని, 702లో ఎన్నో యేండ్లగా ఇండ్లు నిర్మాణం చేసుకొని నివసిస్తున్నారని ఇందులో 15 రోడ్డు మార్గాలు ఉన్నాయని తెలిపారు. నెక్కొండ రోడ్డులో ఏకంగా రోడ్డుపై గుంత తీసి అడ్డుగోడలా చేసి ఆటంక పర్చడం మూర్ఖపు చర్యని మండిపడ్డారు. కాంగ్రేస్ నాయకులు తవ్విన గోతిని తామే చేశామని రెవిన్యూ అధికారులు చెబుతూ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం సిగ్గుచేట ఎమ్మెల్యే గారూ ఇదింతా మీకు తెల్సే జరుగుతుందని నీకు కుడి ఎడమగా ఉన్న వారే కబ్జాలకు పాల్పడుతుంటే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలన్నారు. మీకు కాంట్రాక్టులు వస్తే చాలదని, ప్రజలు అశాంతితో ఉన్నారని గుర్తించాలని, ఈ దందాలకు స్వస్తి పలికి అభివృద్ధి పట్ల దృష్టి పెట్టాలని హితువు పలికారు. నర్సంపేటలో జరిగే అరచాకాలు, కబ్జాలపై జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ వెంటనే స్పందించి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, నల్ల మనోహరెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, నాగిశెట్టి ప్రసాద్, గోనె యువరాజు, మండల

మహిళ సాధికారత ఆచరణలో అమలు కావడంలేదు

ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ సాధికారత అమలు చేస్తా మంటూ నిత్యం చెబుతున్న ఆచర ణలో మాత్రం అమలు కావడం లేదని అఖిలభారత ప్రజాతంత్ర మ హిళా సంఘం (ఐద్వా) వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. బుధవారం ఐద్వా ఖిలా వరంగల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మహిళా సాధికారత - ప్రభుత్వ చర్యలు అనే అంశంపై జిల్లా ఉపాధ్యక్షురాలు భవాని అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా రత్నమాల మాట్లాడుతూ 21వ శతాబ్దం దాటిన మహిళ అసమానత పోలేదన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలు అక్షరాస్యతలో వెనుకబడి ఉన్నారని, శ్రామిక మహిళలు రోజుకు 8నుండి 12గంటలు పనిచేస్తున్న సమాన వేతనాలు, నిజ వేతనాలు రావడంలేదని మండిపడ్డారు. మహిళలకు కనీస ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వం పెంచిన నిత్యవసర సరుకులు కొన్ని సామర్థ్యం లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పభుత్వాలకు చేతనైతే మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో వారి పాత్ర పెంచేలా కృషి చేయాలని కోరారు. సదస్సులో పాల్గొన్న వారిలో యశోద, ఉమా, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, రాధిక, వసంత, ఎలీషా, రజిని, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఎం ఇంటింటి సర్వే

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సంద ర్భంగా బుధవారం సిపి ఎం ఆధ్వర్యంలో కరీమాబాద్ ప్రాంతంలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వ హించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కరీమాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు గున్నాల ప్రభాకర్ మాట్లాడుతూ సిపిఎం



పార్టీ ఆధ్వర్యంలో 32 వ డివిజన్ కరీమాబాద్ ప్రాంతంలో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు పెన్షన్ దారులు వారి సమస్యలను తెలియజేశారని, వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులకు రూ.4వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి సంవత్సరం గడిచిన ఇవ్వడం లేదని తమ దష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా మహిళలకు నెలకు రూ. 2500 పథకాన్ని ప్రభుత్వం పక్కన పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న ఆరు పథకాలలో గ్యాస్ సబ్సిడీ, 200యూనిట్ల ఉచిత కరెంట్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా రూ. లక్ష నగదు తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తి కావస్తున్న ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దష్టి సాధించి ఈబడ్జెట్ లోనైనా కొత్త పెన్షన్లకు తగిన బడ్జెట్ కేటాయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పిలుపులు భాగంగా ప్రజా సమస్యలపై తాము నిర్వహించిన ఇంటింటి సర్వేలో తమ దష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు నిర్వహిస్తామని అయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అప్పాజీ వాణి, మూడెడ్ల ఉపేందర్, అంగిరిక వెంకట్, చిమ్మని భాగ్యలక్ష్మి, బోరగాని రమ్య, రజిత, రంజాన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్

రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్

నవతెలంగాణ-వరంగల్

టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ టీఎన్జీవో భవన్ నందు జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తుందని, ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కారమైతాయని అలాగే టీఎన్జీఓ సంఘం 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఉద్యోగుల మహాసభను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల హక్కుల కోసం పోరాడడంలో, సమస్యలకు పరిష్కారం చూప డంలో ముందు వరుస లో ఉండే ఏకైక సంఘం మనదన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాం కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ ల ద్వారానే పరిష్కారం అవుతాయని, డైరీ ఆవిష్కరణ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల



జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు,అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, టీ జీఓ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి గాజే వేణుగోపాల్,రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు,జిల్లా సహాధ్యక్షులు లావుడియా హేమా నాయక్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

దాడువాయి చార్జీలను మార్కెట్ కమిటీ చెల్లించాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

నవతెలంగాణ-కాశీబుగ్గ



రైతుల పంటలను తూకం వేసే దాడువాయి చార్జీలను మార్కెట్ కమిటీ చెల్లించే విధంగా చూడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ కోరారు. ఈమేరకు బుధవారం తెలంగాణ రైతు సంఘం నాయకులు జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు పండించిన పంటలు అమ్ముకోవడానికి మార్కెట్ కు తీసుకువస్తే వారిపై అనేక రకాల చార్జీలను వసూలు చేస్తున్నారని, పంట కొనుగోలు చేసిన వారిపై చార్జీలను వసూలు చేయాలన్నారు. రైతులపై ఆర్థికభారం తగ్గించాలంటే దాడువాయి చార్జీలను మార్కెట్ కమిటీ భరించాలన్నారు. రైతులు అమ్మిన పంటపై మార్కెట్ కమిటీకి రూ. కోట్లలో ఆదాయం వస్తుందని, ఇంత పెద్ద మొత్తంలో మార్కెట్ కమిటీలకు ఆదాయం వచ్చినప్పుడు దాడువాయి చార్జీలను మార్కెట్ కమిటీ నుండి ఇప్పించి రైతులను ఆర్థికంగా ఆదుకోవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య కోశాధికారి సిరుల రవీందర్ కమిటీ సభ్యులు పిరయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బిడ్డ రామస్వామికి భూమిని అప్పగించాలి

నవతెలంగాణ-నర్సంపేట



గిరిజన బిడ్డ, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామికి భూమిని అప్పగించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్య జగన్ డిమాండ్ చేశారు. బుధవారం ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని మాధన్నపేట రోడ్డులోని సర్వే నెంబర్ 111/1/91, 111/1/2లోని 3.30 ఎకరాల భూమిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ 2019లో గుగులోతు రామస్వామి నాయక్ రామ అనసూర్యదేవి వద్ద కొనుగోలు చేసి ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకొనేందుకు ప్రయత్నించగా రిజిస్ట్రర్ కార్యాలయంలో ప్రొహిబిటేట్ ల్యాండ్ జాబితో ఉన్నదని తెల్సుకొని మిగతా డబ్బులు చెల్లించలేదన్నారు. కొంత మంది కాంగ్రేస్ నాయకులు ఇట్టి భూమిలో అక్రమ నిర్మాణం చేస్తుండగా అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. భూమిని కాపాడుకొనేందుకు గిరిజనులతో కలిసి అక్కడి వెళ్లగా కాంగ్రేస్ నాయకులు విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారని విమర్శించారు. భూమిని కాపాడాలని కోరిన గిరిజనులపై కేసులు భనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రసిటీ చట్ట ప్రకారం కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాధవత్ సోము నాయక్, మాజీ ఎంపీటీసీ భూక్య రెడ్డి నాయక్, భూక్య సుధాకర్, బాదవత్ రమేష్, భానుధీర్, భూక్య మోహన్, రాము, వెంకన్న, హేమ్లా, సోములా నాయక్, వీరన్న నాయక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీయుత 1వ అదనపు ప్రధమ శ్రేణి జూనియర్ సివిల్ జడ్జి ఖమ్మం గారి కోర్టులో
ఒ.యస్. నెం. 25/2023

బిట్వీన్ :
1) బోడ్లపాటి ఝాన్సీరాణి
2) గడిపర్తి దీపిక ... వాదులు

మరియు

1) మల్లెంపాటి ప్రభాకర్
2) మల్లెంపాటి కృష్ణవేణి .... ప్రతివాదులు

టు,
కటకం ఫణిచందర్, తండ్రి : బుచ్చిలింగం, నివాసం : ఇ.నెం. 16-10-1236/ఏ, శివనగర్, వరంగల్ సిటి & జిల్లా.

ప్రకటన

ఇందుమూలముగా కటకం ఫణిచందర్, ప్రపోజ్డ్ పార్టీ గార్కి తెలియ చేయునది ఏమనగా, పై పెండింగ్ దావాలో గల షెడ్యూల్డ్ ఆస్తిని, రెండవ ప్రతివాది మీకు అమ్మినట్లుగా పై కోర్టులో లిఖిత పూర్వకంగా తెలిపినారు. సదరు విషయం ననుసరించి పై దావాలో మిమ్మల్ని కూడా ప్రతివాదిగా చేర్చమని పిటిషన్ దాఖలు చేసినాము. ఇట్టిదావాలో మీకు అనేకసార్లు కోర్టు ద్వారా నోటీసులు జారీ చేసినప్పటికీ మీరు స్పందించనందు వలన కోర్టు వారి అనుమతితో ఈ ప్రకటన ద్వారా ది. 15.04.2025వ తేదీన ఉ.గం. 10.30 ని॥లకు పై కోర్టులో మీరు గాని, మీ లాయర్ ద్వారా గాని హాజరు కాగలరని తెలియజేయడమైనది. లేని యెడల మీ పరోక్షంలో సదరు కేసు విచారణ చేయబడును.

// కోర్టు వారి అనుమతితో//

వేంసాని రవికుమార్
అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9848935458

ఖమ్మం.
ది. 12.3.2025

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు సహకరించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు



ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ వద్ద చేసేందుకు మండల ప్రజలు సహకరించాలని అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు మంద రవి కోరారు. బుధవారం సంఘం నాయకులు విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో బాబాసాహెబ్ బీఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని మండల ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో యువజన సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు



మండలంలోని పున్నేల్ గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ మహిళా సెల్ మండల అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా తల్లి కొమురమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు కాకతీయ యూనివర్సిటీ సీఐ రవికుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే బుధవారం ఉదయం గుండ్లసింగారం ప్రాంతంలో కెనాల్ వద్ద నీటిలో కొట్టుకుపో తుండగా స్థానిక ప్రజలు సమాచారంతో హుటాహుటిన వెలికితీయడం జరిగిందన్నారు. సుమారు 35ఏళ్ల పురుషుడు నలుపు రంగు టీషర్ట్, బ్లూ కలర్ లోయర్, బ్రౌన్ కలర్ శాండిల్స్ చెప్పులు వేసుకుని ఉన్నాడని ఎవరైనా గుర్తిస్తే 8712685115, 8712685088, 8712685004 నెంబర్లకు సమాచారం అందించాలని కేయూ సీఐ తెలిపారు.

రీవాల్యుయేషన్ అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ మెయిన్స్ ఫలితాలలో రీకౌంటింగ్ తో పాటు రీవాల్యుయేషన్ కి కూడా అవకాశం కల్పించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-వేలేరు



వ్యక్తిని మాటల్లో దింపి అతని షర్ట్‌లో నుండి సెల్‌ఫోన్, నగదును దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేలేరు శివారులో నారాయణగిరికి గ్రామానికి చెందిన పుట్ట సుదర్శన్ అనే వ్యక్తి ఆదివారం పశువులకొట్టంలో తనషర్ట్‌ను ఉంచి పాలుపితుకుతుండగా హుజురాబాద్ మండలంలోని ఇప్పలనర్సింగాపూర్ గ్రామానికి చెందిన గోవిందుల కుమారస్వామి అనే వ్యక్తి అతడిని మాటల్లో పెట్టి సెల్‌ఫోన్, రూ.2500లు నగదు తస్కరించి అక్కడ నుండి ఉడాయించాడు. బుధవారం పోలీసులతో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా కుమారస్వామి తన ద్విచక్ర వాహనంతో వస్తూ తమను చూసి పారిపోయేందుకు యత్నించగా పట్టుకుని విచారించామన్నారు.

ఈ విచారణలో తనుసెల్‌ఫోన్, రూ.2500 నగదు చోరీ చేసినట్లు ఒప్పుకోవడంతో అరెస్ట్ చేసి నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉద్యోగ ఫలితాలను వాయిదా వేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఉద్యోగాల భర్తీ ఫలితాలను ప్రభుత్వం వాయిదా వేయాలని డాక్టర్ మా మిడాల లింగయ్య, మంతిని శంకర్‌లు అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం లేకుండా ఉద్యోగ ఫలితాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ బుధవారం కాకతీయ యూనివర్సిటీలోని దూరవిద్య కేంద్రంవద్ద రిలే నిరవధిక దీక్షను ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ అధ్యక్షతన మాదిగ విద్యార్థులు చేపట్టగా డాక్టర్ మామిడాల లింగయ్య, మంతిని శంకర్ లు నల్ల కండు వలు వేసి దీక్ష ప్రారంభించారు. ఈ దీక్షను సంకినేని వెంకట్ మాదిగ విరమిం పజేశారు. ఈ దీక్షలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి, మంద భాస్కర్, సీనియర్ రీసెర్చ్ స్కాలర్ మాదాసి రమేష్, కేయూ అధికార ప్రతినిధి మారపల్లి రాణా ప్రతాప్, బొస్కే నాగరాజు, రొడ్డ రాంబాబు, జన్నె భారత్, చరణ్ ప్రసన్న, సుమన్ విద్యార్థులు దీక్షలో పాల్గొన్నారు.

పరకాల : ఎస్సీ ల వర్గీకరణపై పునః సమీక్ష జరగాలంటూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్ మాదిగ, మంగళపల్లి రాజు మాదిగ, బొచ్చు శ్రీనివాస్ మాదిగ, చెరుకు వేణు మాదిగ, తిక్కరాజు మాదిగ, కొయ్యడ జశ్వంత్‌మాదిగ, బొచ్చు బాబు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ మీద మాట ఇచ్చి మాటను సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష మూడవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నదునూరి రఘు, జిల్లా ఉపాధ్యక్షులు మంద రవి, మాజీ మండల అధ్యక్షులు, నాగేళ్ళి రాజు, ఎంఈఎఫ్ నాయకులు నత్తి చేందర్, రఘు, సదానంద, రవి పాల్గొన్నారు.

దామెర : ఎస్సీ వర్గీకరణ విషయంలో సీఎం మాటనిలుపుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వర్గీకరణ ఆమోదింప చేసిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజకుమార్, వేల్పుల శ్రీనివాస్ మాదిగ, మహేష్ మాదిగ, వేల్పుల ప్రసాద్‌మాదిగ, శ్రీను, అనిల్ మాదిగ, రతన్ మాదిగ, భారత్ మాదిగ,రాకేష్ మాదిగ, బిక్షపతి మాదిగ పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఇంచార్జ్ బరిగెల ఏలియా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొక్కల నారాయణ మాదిగ దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ సీఎం అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం మాదిగ, ఇస్లాం బాబుమాదిగ, సింగారపు చంద్రమౌళి మాదిగ, బొక్కల అనిల్ మాదిగ, బాలరా బాబు మాదిగ, రవి, కుమారస్వామి పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రూ.600లు చెల్లించాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా పనిచేసే ప్రతికూలికి కొలతలతో నిమిత్తం లేకుండా దినకూలి రూ.600 ఇవ్వాలని, పనిచేసిన కూలీలకు పేస్లిప్పు ఇవ్వాలని, పనిచేసే చోట నీడ మంచినీటి వసతి కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మునిగాల బిక్షపతి, కర్రే లక్ష్మణులు, బొట్టు బిక్షపతిలు ప్రభుత్వాన్ని, జిల్లాఅధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో ఉపాధి హామీ పని జరుగుతున్న చోటపనులను పరిశీలించి కూలీల సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి, వారి సమస్యలపై అధికా రులతో మాట్లాడారు. నిలువన నీడలేని ఎర్రటి ఎండలు కూలీలు గట్టి నేలపై పనిచేస్తున్నారని, నీడసౌకర్యం, మంచినీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు వంటివి లేవని పనిముట్లు లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

డాక్టర్ వెంకటనారాయణకు ఘన సన్మానం

నవతెలంగాణ-సుబేదారి



పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారిగా పనిచేసి జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి పై బదిలీపై ఖమ్మం జిల్లా కు వెళ్లిన డాక్టర్ కె.వెంకట నారాయణను ఉద్యోగులు ఆత్మీయ సన్మాన సభలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సభకు హనుమకొండ జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి ఇన్చార్జ్ డాక్టర్ కె.విజయభాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని అన్నివిభాగాల పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు డాక్టర్ కేవీ.నారాయణ గత ఐదేళ్లుగా అందించిన సేవలను కొనియాడిన ఉద్యోగులందరూ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.జగన్ మోహన్‌రావు, హనుమకొండ జిల్లా టీజీవో అధ్యక్షులు డి. మురళీధర్ రెడ్డి , కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, టిఎన్జీఓఅధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి సోమన్న, జిల్లా ట్రెజరీ అధికారి ఆకవరం శ్రీనివాస్‌కుమార్, డీఆర్డీఓ మేన శ్రీనివాస్ తదితర ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులాల్లో వసతులపై ప్రత్యేక దృష్టిసారించాలి



- **హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

నవతెలంగాణ-సుబేదారి

గురుకులాల్లో నాణ్యమైన భోజనం,పరిశుభ్రత,టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ గురుకులాలు, కస్తూరిబా విద్యాలాయాల్లో ఫుడ్ సేఫ్టీ, వసతుల కల్పన, ఇతర అభివద్ధి పనుల పై వివిధశాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 110 గురుకులాలు ఉన్నాయని, భోజనం, ఇతర వసతులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని డీఆర్ఓ వైవీ.గణేష్ కలెక్టర్ కు వివరించారు. గురుకులాల్లో తాగునీరు, టాయిలెట్స్, మెష్ డోర్స్, కాంపౌండ్ వాల్స్, ఇతర మౌలిక వసతుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ గురుకులాల్లో సమస్యలు కలెక్టర్ అడిగి తెలుసుకుని వాటి పరిష్కరానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాల్లో కల్పిస్తున్న వసతులపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. గురుకులాల్లోని అన్ని వసతులు బాగుండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల విద్యాలయాల్లో అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు అందించే భోజనం మెనూప్రకారం నాణ్యతగా అందించాలని, బియ్యం, పాలు, కూరగాయలు, ఇతర సరకులు నాణ్యతగా ఉండాలన్నారు. మైనర్ రిపేర్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా గురుకులాలకు నీటి సరఫరా జరగాలన్నారు. సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఈవో వాసంతి, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, డీడబ్ల్యుఓ జయంతి, డీఎస్‌డబ్ల్యుఓ శ్రీలత, అధికారులు పాల్గొన్నారు.

సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులదే

- **రాష్ట్ర గ్రంథాల సంస్థ చైర్మన్ ఎండి.రియాజ్**

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



భారతీయ సమాజాన్ని మార్చగలిగే శక్తి కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి.రియాజ్ అన్నారు. బుధవారం ములుగురోడ్డు సమీపంలో ఎల్బీ బీఈడీ కళాశాల వార్షికోత్సవానికి కళాశాల చైర్మన్ కె.శ్యాంసుందర్ అధ్యక్షత వహించగా ఎండి.రియాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఛాత్రోపాధ్యాయులు బోధనరంగాన్ని ఎంచుకోవడం పట్ల ఆయన ప్రశంసించారు.పాఠశాలస్థాయి నుంచి విద్యార్థులకు పేపర్‌రీడింగ్ అభిరుచిని పెంపొందించాలని కోరారు. బీఈడీ కోర్స్ డిమాండ్ పడిపోవడానికి కారణం ఉద్యోగ అవకాశాలు లేకపోవడమేనని చెప్పారు. టీచర్ఎడ్యుకేషన్‌లో మహిళల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో బోధనపై క్రమంగా అంకిత భావం తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు విద్యయే అసలైన ఆస్తిఅని స్పష్టం చేశారు. ఉన్నత విద్య అవకాశాలను అందిపుచ్చుకొని దేశ అభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కేరళ రాష్ట్రంలో 9వేల గ్రంథాలయాలున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం 600 మాత్రమే ఉన్నాయన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రంథాలయాలే సమాజంలో మార్పుకు మూలమన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో గ్రంథాలయ ఉద్యమస్ఫూర్తిని గుర్తు చేశారు. ప్రజల్లో జాతీయ సమైక్యత, లౌకిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత యువతపై ఉందని స్పష్టంచేశారు. భారతీయ సమాజం మాతత్వ విలువలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీల భర్తీకి ఏప్రిల్ మాసంలో ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఉన్న ఖాళీలను భర్తీచేస్తూ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.

ప్రొఫెసర్ రామ్నాథ్ కిషన్ మాట్లాడుతూ సమాజ మార్పులో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైందని గుర్తు చేశారు. ఆధునిక సాంకేతిక విలువల్ని బోధనలో జోడించి పాఠశాల విద్యను అభివృద్ధిలోకి తీసుకురావాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్బీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, కరస్పాండెంట్ ప్రేమ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ జేస్పాల్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయ రేఖ, బి.శ్రీలత, డాక్టర్ ఉమామహేశ్వరీ, కోడం కుమారస్వామి,ధనలక్ష్మి, కే.స్వప్న, సాగంటి మంజుల, మమత, నీలోఫర్, ఎస్.రాధ, డాక్టర్ రామయ్య, రజిత, శారద, ఎడ్ల రాజు,మోహన్‌సింగ్, సుమన్,ఉమాశంకర్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని తిమ్మాపూర్‌లో పలు సీసీ రోడ్లులకు సింగిల్ విండో డైరెక్టర్ ముప్పుమహేందర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమము.లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పొన్నం అనూప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సంతాజి, టిపిసిసి మెంబర్ అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, హింగే శ్రీకాంత్, తాళ్లపల్లి రంజిత్, తోకల లక్ష్మారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బొక్కభాస్కర్, నాయకులు గూడెం లింగయ్య, వెల్తూరి లింగయ్య, శ్రీరాముల కష్ణమూర్తి, మోహన్ రెడ్డి, తాళ్లపల్లి దిలీప్‌గూడెం వినయ్, జట్టి భరత్, వెల్తురు చిరంజీవి, అశోక్, చంద్రగిరి కుమార స్వామి, వెల్తూరి రవి, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతీ గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలి



నవతెలంగాణ-కమలాపూర్

ప్రతి గ్రామంలో కనీసం 80 మంది కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎంపీడీవో గుండె బాబు కోరారు. బుధవారం మండలంలోని అంబాలలో ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో కనీసం 80 మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని, వేసవి కాలం దృష్ట్యా పని ప్రదేశంలో మంచి నీరు, నీడ సౌకర్యం కల్పించాలని, ఏఎన్ఎం, ఆశా వర్కర్ల వద్ద నుండి ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకొని, ఫస్ట్‌ఎయిడ్ కిట్ కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఉపాధిహామీ సిబ్బంది కూలీలకు రూ.300లు వేతనం గిట్టుబాటయ్యేలా మార్కింగ్ చేసి వారితో పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్ హాస్పిటల్ వైద్యుల అరుదైన శస్త్రచికిత్స

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మెడికవర్ హాస్పిటల్స్‌లో అధునాతన శస్త్రచికిత్స ప్రఖ్యాత ఈఎన్‌టి సర్జన్ డాక్టర్ భరద్వాజ్ ద్వారా నిర్వహించారు. వరంగల్ పరిసర ప్రాంతాలకు చెందిన గణేష్ అనే వ్యక్తి పది రోజుల నుండి జ్వరం, తీవ్రమైన మెడనొప్పి, ఆహారం మింగడంలో ఇబ్బందితో బాధపడుతున్నాడు. డిసెంబర్ 5న మెడికవర్ హాస్పిటల్స్‌లో డాక్టర్ భరద్వాజ్ తెలిపారు. సిటీస్కాన్ ద్వారా రోగిని పరీక్షించి 50-60ఎంఎల్ చీము పేరుకు పోయినట్లు నిర్ధారించినట్లు వివరించారు. మెడియాస్టినల్ చీము చాలాఅరుదు కానీ వాటిస్థానం కారణంగా చాలా క్లిష్టమైనది, ఊపిరితిత్తులు, గుండె శ్వాసకోశ ఇబ్బందులతో సంబంధం ఉన్న ప్రాణాంతక సమస్యలను కలిగి ఉంటుంది. మిడ్‌లైన్ నెక్‌అప్రోచ్ మెడియాస్టినల్ అప్రోచ్ ఉపయోగించి హెమిస్టెర్నోటమీ ద్వారా ఎడమ పారా ట్రాచల్ డీప్ నెక్ స్పేస్ మెడియాస్టినమ్ నుండి చీమును తొలగించడానికి సహాయక చికిత్సతోపాటు సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు డాక్టర్ భరద్వాజ్ , కార్డియోథొరాసిక్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్ సహాయంతో శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. మూడు వారాల తర్వాత రోగి పూర్తిగా కోలుకున్నట్లు వివరించారు.

పరిశ్రమల్లో సామర్థ్యం కలిగిన నిపుణులను తయారు చేసుకోవాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ



నైపుణ్య అభివృద్ధిలో పరిశ్రమలతో సహకారం చేసుకోవడం ద్వారా సామర్థ్యం కలిగిన నిపుణులను తయారు చేయాలని పద్మశ్రీ డాక్టర్ బీవిఆర్. మోహన్‌రెడ్డి సూచించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్‌లో విజయవంతంగా ఇండస్ట్రీ-అకాడమియా ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్‌ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ డాక్టర్ బీవిఆర్. మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ-విద్యా సంస్థల సహకారం ఎంత ముఖ్యమో వివరించారు. డాక్టర్ రెడ్డి విద్యా సంస్థలు పరిశ్రమలతో దగ్గరగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే, ఈ కాలంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన నాలుగు ముఖ్యమైన సాంకేతిక మూలాలను ప్రస్తావించారు.అదనంగా, స్టార్టప్‌ల అభివృద్ధి భారతదేశ పురోగతికి అత్యవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆవిష్కరణల ప్రదర్శన ఎక్స్‌పో ఏర్పాటు చేయబడింది. దీని ద్వారా పరిశ్రమ నిపుణులు ఎన్ఐటి వరంగల్‌లో జరుగుతున్న పరిశోధనలను అర్థం చేసుకోవచ్చు, వివిధ విభాగాలు, ప్రతిభా కేంద్రాలు, స్టార్టప్‌లు పరిశ్రమకు తమ పరిశోధనలు, ఆవిష్కరణలు ప్రదర్శించిసహకార అవకాశాలను పెంచుతాయన్నారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి పరిశ్రమ ప్రతినిధులను స్వాగతించారు. సమాజ సమస్యల పరిష్కారానికి ఈ సంస్థ కట్టుబడి ఉందని పేర్కొంటూ పరిశ్రమ నాయకులను పరిశోధన, ఆవిష్కరణలతో కలిసి పని చేద్దామని కొరారు. ఎన్ఐటి వరంగల్‌లో పరిశోధన అభివృద్ధి డీన్ ప్రొఫెసర్ శిరీష్ సోనవానే పరిశోధనా గురించి వివరణాత్మకంగా వివరించారు.

గూడ్స్‌రైలులో మంటలు-తప్పిన పెనుప్రమాదం

నవతెలంగాణ-కమలాపూర్



మండలంలోని ఉప్పల్ రైల్వేస్టేషన్‌లోని బొగ్గు గూడ్స్ రైలుబోగిలో పొగలు బుధ వారం అలుముకున్నాయి. బలార్షా నుండి బళ్లారికి వెళుతున్న బొగ్గుగూడ్స్ రైలు పొట్కపల్లి రైల్వేస్టేషన్ సమీపంలోకి వచ్చేసరికి పొగలు అలముకున్నాయి. గూడ్స్ రైల్లోని పొగలను గమనించిన వేరే ప్యాసింజర్ రైలు లోకోపైలట్,గూడ్స్ రైలుగార్డుకు సమాచారం అందివ్వడంతో ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో రైలు నిలిపివేశారు. ఉప్పల్ రైల్వే స్టేషన్ స్టేషన్ మాస్టర్ హుజురాబాద్ ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని అలుముకున్న పొగలను ఆర్పి వేశారు.దీంతో రైల్వేకి పెద్ద ఎత్తున ఆస్తినష్టం జరగకుండా కాపాడారు.

ఫాగున్ మడాయ్ ఉత్సవానికి హాజరైన దాస్యం

నవతెలంగాణ-నక్కలగుట్ట



ఛత్తీస్‌గఢ్ లోని దంతెవాడ కేంద్రంగా జరిగే ప్రసిద్ధ ఫాగున్ మడాయి ఉత్సవానికి ప్రస్తుత కాకతీయ వారసుడు మహారాజా కమల్ చంద్ర భంజ్‌దేవ్ కాకతీయ ఆహ్వానం మేరకు మాజీ చీఫ్‌విప్ , హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. వరంగల్ నుండి వెళ్లి బస్తర్ లో మలి కాకతీయ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన అనంతరం అక్కడి కాకతీయ పాలకులు నిర్మాణం చేసిన ఆలయాలను మహారాజ కమల్ చంద్ర తోకలిసి సందర్శించారు. ముందుగా మహారాజా బస్తర్ తో కలిసి దంతేవాడలోని శక్తిపీఠమైన శ్రీదంతేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఆలయాలను దర్శించుకోవడం, స్థానిక ప్రజల ఆదివాసీ సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రముఖ వేడుకలలో ఒకటి.

అనంతరం బర్సూర్ ప్రాంతంలోని నాగవంశీ రాజుల కాలం నాటి గొప్ప వారసత్వ సంపద ఉన్న అనేక పురాతన ఆలయాలను సందర్శించారు. ముఖ్యంగా మామా-భాంజా ఆలయంలో ఉన్న పురాతన తెలుగు శాసనాన్ని పరిశీలించారు. ఈప్రాంతానికి తెలుగువారితో ఉన్న సంబంధాన్ని చాటిచెబుతోందని కమల్‌చంద్రభంజ దేవ్ అభిప్రాయపడ్డారు. అలాగే వరంగల్ చరిత్రకు ముడిపడి ఉన్న పెద్దమ్మ గుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటువంటి ప్రదేశాలు మన సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెబుతాయని, భవిష్యత్తు తరాలకు మన పూర్వీకుల వారసత్వాన్ని అందించాలంటే మనం వీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టార్చ్ సంస్థ కార్యదర్శి అరవింద్ ఆర్య పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-సుబేదారి



గ్లోబల్ హోప్ ఛాలెంజ్ సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా సంక్షేమ శాఖ అధికారి డిడబ్ల్యుఓ జయంతి అన్నారు. గ్లోబల్ హోప్ ఛాలెంజ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 20 మంది వికలాంగులు, వితంతువులు, అనాథలకు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను దేవుని సంఘం జనరల్ పాస్టర్ కిమ్ జ్యోచ్యేల్ కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి జీవనం గడవనటువంటి నిరాశ్రయులకు చేయూతనందించడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఎల్లవేళలా వారికి అండగా ఉంటారని ఆమె పేర్కొన్నారు. వాతావరణం సంక్షోభాలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి నిరంతరం సేవలు చేస్తున్న గ్లోబల్ హోప్ ఛాలెంజ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జట్టి జయంతి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ డి.కళ్యాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో చల్లా దంపతులు

నవతెలంగాణ-పరకాల

కలియుగ వైకుంఠం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి - జ్యోతి దంపతులు బుధవారం రోజున దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

రూబి జెస్ట్ 2025 పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అద్వర్యం లో మార్చి 19 నుంచి 22 వరకు రూబీ జెస్ట్ 2025టెక్నికల్ ఫెస్ట్ నిర్వహిస్తున్నారు. మార్చి 19న ఫ్లాష్‌మాబ్, 20, 22 లో వివిధ ఈవెంట్స్ నిర్వహిస్తునట్టు, ప్రిన్సిపాల్ డాక్టర్ కే.భిక్షాలు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాజీపేట ఫాతిమా మాత మహా ప్రధాన ద్వారా తోరణం ప్రారంభం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫాతిమా మాత మూడు రోజుల తిరునాళ్లలో రెండోరోజు బుధవారం ఫాతిమా ప్రధాన మహాద్వారా తోరణాన్ని విశాఖపట్నం బిషప్ అగ్ర పీఠాధిపతి ఉడుమల బాల ప్రారంభించారు. ఫాతిమా మాత స్వరూపంతో ఫాతిమా నగర్ దర్గా పురవీధుల్లో ప్రదక్షిణలు నిర్వహించారు. చర్చిలో స్వస్థత ప్రార్థన, దివ్య పూజబలి ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకలలో లక్షలాదిమంది భక్తులు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబూబక్కర్,ఫాదర్ కాసుమర్‌రెడ్డి, ఫాదర్ టి.జోసఫ్, ఫాదర్ పి.సురేష్, ఫాదర్ ఎన్.సురేందర్, ఫాదర్‌నవీన్, ఫాదర్ అనుకిరణ్, ఫాదర్ అశ్విన్, బొక్క దయాసాగర్,మత్యాస్‌రెడ్డి, సీఐ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ ద్వారా ఇండ్లు అగ్ని ప్రమాదానికి బుగ్గిపాలైన బాధిత కుటుంబాలైన ఇందారపు కుమార్, శోభారాణి-ఇందారపు పద్మ-రవి కుటుంబాలకు రెవెన్యూశాఖ అధికారులు చేయూతనిచ్చారు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం బియ్యం,పప్పులు,నూనె,ఉప్పు తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ శాఖ సిబ్బంది మహేష్,రేషన్ డీలర్ సురేష్ పాల్గొన్నారు.

అటవీ అధికారులకు అరుదైన నక్షత్ర తాబేలు అప్పగింత

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్-వి గ్రామానికి చెందిన ఆకునూరి సదయ్య వారి కుమారుడు విశ్వజిత్ అరుదైన నక్షత్ర తాబేలును అటవీ అధికారులకు అప్పగించారు. గత నాలుగు రోజుల క్రితం వారి స్వగ్రామం నుండి ప్రయాణిస్తున్నప్పుడు అందుకుతండా అటవీ ప్రాంతం దగ్గర రోడ్డు దాటుతుండగా నక్షత్ర తాబేలు కనిపించింది. ఆ తాబేలును ఇంటికి తీసుకువచ్చి అటవీ అధికారులకు సమాచారం అందిన వెంటనే అధికారులు వచ్చి బుధారం తీసుకువెళ్లారు. ఆకునూరి సదయ్యను అటవీ అధికారులు అభినందించారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

నవతెలంగాణ-వాజేడు



మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం వాజేడు మండల కేంద్రంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావుతో కలిసి మండలస్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన అర్హులను గుర్తించి అందజేయడానికి చొరవ చూపాలని, మండల కేంద్రాల్లోని ఎంపీడీవో, ఎంపీవో కీలక పాత్ర పోషించాలని అన్నారు. వేసవిలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని, అవసరమైన పక్షంలో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను ఇప్పటికే సేకరించడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ఆయా విత్తన కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. నష్టపోయిన రైతుల వివరాలను మండల వ్యవసాయ కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయంలో సూచిక బోర్డులపై పేర్లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. నష్టపోయిన రైతు పేరు లేని పక్షంలో గురువారం లోగా పేరు నమోదు చేయించుకోవాలని అన్నారు. మండలంలో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇంజనీరింగ్‌శాఖ అధికారులు ఆయా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లాస్థాయి అధికారులు, మండలస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ దావూద్, రత్నం రాజేందర్

నవతెలంగాణ- ములుగు



అంగన్‌వాడీ సెంటర్లను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శిలు ఎండీ దావూద్, రత్నం రాజేందర్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం అధికారి రాజ్‌కుమార్, డీడబ్ల్యూఓ కార్యాలయ అధికారి శంకంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ మొబైల్ అంగన్‌వాడీ సెంటర్లను రద్దు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని, రాష్ట్ర బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు అధిక నిధులు కేటాయించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మార్చి 17, 18 తేదీలలో కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల నిరసన ధర్నా చేపట్టుతున్నామని తెలిపారు. పూర్వ ప్రాథమిక ఎలిమెంటరీ స్థాయి విద్యార్థులను పీఎం శ్రీ పథకం కింద ప్రైమరీ స్కూలుకు పంపిస్తే అంగన్‌వాడీ సెంటర్లు నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉందన్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు పోటీగా మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల్ని పిఎం శ్రీ పథకం కిందికి తీసుకువచ్చారని అన్నారు. 50 సంవత్సరాలుగా అనేక ప్రజాదరణ పొందిన ఐసీడీఎస్‌ను కేంద్ర ప్రభుత్వం బలోపేతం చేయాల్సింది పోయి రకరకాల పథకాలతో నిర్వీర్యం చేసే విధానాలను అవలంభిస్తున్నదని అన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా వంతపాడుతుందని అన్నారు. అంగన్‌వాడీలకు ప్రతినెల ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి వేతనాలు ఇవ్వాలని అన్నారు. ఇటీవల మినీ టీచర్ నుంచి మెయిన్ టీచర్‌గా ప్రమోషన్ పొందిన అంగన్‌వాడీ టీచర్లకు పెరిగిన వేతనాలు ఇస్తూ వెంటనే 11 నెలల ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన అంగన్‌వాడీ టీచర్లకు వెంటనే ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కురెందుల సమ్మక్క, జిల్లా నాయకురాలు పద్మారాణి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, సరిత, దీప, లక్ష్మి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణపై గ్రామసభ

హాజరైన సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)



చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా జాదరావుపేట పెద్ద చెరువు కరకట్ట విస్తరణ కోసం అవసరమైన భూమి సేకరణపై మంగళవారం గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ రైతుల నుంచి సేకరించనున్న 5.16 ఎకరాల భూమికి సంబంధించిన నిర్వాసిత రైతుల పేరు,కోల్పోతున్న విస్తీర్ణం వివరాలను అధికారులు గ్రామసభలో చదవి వినిపించారు. తాము కోల్పోతున్న భూమి కంటే తక్కువ విస్తీర్ణం నమోదు చేశారని పలువురు రైతులు కాటారం సబ్ కలెక్టర్, భూ సేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మయాంక్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. భూ సేక రణకు రైతులు సహకరించాలని కోరారు. ఈ గ్రామసభలో తహసీల్దార్ నాగ రాజు, ఆర్ఐ వెంకన్న, భూ సేకరణ విభాగం, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆవుదూడపై పులి దాడి

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

కాటారం మండలంలోని జాదరావుపేట పరిధిలోని రఘుపల్లి అటవీ ప్రాంతంలో ఆవు దూడపై పులి దాడి చేసిన ఘటన బుధవారం వెలుగుచూసింది. ఉదయాన్నే అటవీ ప్రాంతంలో వెళ్లిన పశువుల కాపరులు ఆవు దూడ మ తి చెంది ఉండడాన్ని గమనించి గ్రామస్థులు, అటవీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో దామెరకుంట సెక్షన్ అధికారి చంద్రశేఖర్ నేత త్వంలో అటవీ ప్రాంతానికి వెళ్లిన అధికారులు పులి దాడికి పాల్పడిన ఆవును పరిశీలించి పలుచోట్ల పాదముద్రలను గుర్తించి ట్రాప్ కెమెరాలను అమర్చినట్లు తెలిసింది. కొన్ని రోజులుగా పులి కదలికలు కాటారం, మహదేవపూర్ ప్రాంతంలోనే ఉండడం, ఆవుదూడపై దాడికి పాల్పడడంతో సమీప అటవీ గ్రామాల ప్రజల్లో భయాందోళనలు నెల కొన్నాయి. సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వన్య ప్రాణులకు హాని తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డిజిటల్ పేమెంట్స్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-గణపురం



తెలంగాణ గ్రామీణ బ్యాంకు చెల్పూర్ బ్రాంచి ఆధ్వర్యంలో జడ్పీఎస్ఎస్ చెల్పూర్ విద్యార్థులకు డిజిటల్ పేమెంట్స్ పై బుధవారం అవగాహన కల్పిం చారు. ఈ సదస్సులో ఆర్బిఐ నుండి వచ్చిన అధికారి వెంకటరమణ మాట్లా డుతూ డిజిటల్ పేమెంట్స్ అవగాహన పెంపొందించు కోవాలన్నారు. ఫోన్ పే, గూగుల్ పే, భీమ్ అప్, పేటీమ్, మొదలగు సేవలు వివరించారు. తెలి యని వ్యక్తులకు చేసే ఫోన్ కాల్స్ సమాచారం చెప్పవద్దన్నారు. అకౌంట్, ఎటి ఎం ఓటీపీ, సీవీవీ నంబర్స్ ఎవరికీ చెప్పవద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సమాచారం అందించాలన్నారు. ఆన్‌లైన్ గేమ్స్, లోన్స్ పట్ల జాగ్రత్త వహించలి బ్యాంకులు పరిష్కారం చూపని సమస్యలు ఉంటే ఆర్‌బి.ఐ ద్వారా పరిష్కారం కల్పిస్తుందని తెలిపారు. ఈ సదస్సులో ఆర్‌బిఐ అధికారులు, భారత్ కుమార్, టీజీబీ-వరంగల్ రీజినల్ ఆఫీస్ నోడల్ అధికారి .శ్రీనివాస్ ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ . ప్రేమ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మల్లేష్, బ్యాంకు మిత్ర పూర్ణచందర్, పాఠశాల ఇన్‌చార్జి జ్యోతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నాగేపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదవపూర్ మండలం పీహెచ్‌సీ కాళేశ్వరం పరిధి అన్నారం సబ్ సెంటర్ నాగేపల్లి గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. 28మందికి పరిక్షించి, 8మందికి సిరా కలెక్షన్ సేకరించి,8మందికి మలేరియా రక్త నమూనాలు సేకరించారు. మలేరియా రాపిడ్ టెస్టులు చేయగా అందరికి నెగెటివ్ రావడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఇంటిఇంటికి తిరిగి పరిసరాల ను పరిశీలించి,డ్రైడే నిర్వహించారు. దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్, పీహెచ్ఎన్ నీరజ, జిల్లా ఎపిడమిక్ టీం మెంబెర్స్ పరమేశ్వర్, గోపి, సతీష్ హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమణయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎం విజయ, ఆశ వర్కర్స్ జరీనా, స్వరూప, అంగన్‌వాడీ టీచర్ ఆలం శారద, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నుంచి అడవులను రక్షించాలి

కొయ్యూర్ రేంజర్ రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అగ్ని ప్రమాదాల నుంచి అడవులను రక్షించాలని కొయ్యూర్ రేంజర్ రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్యాంసుందర్ అధ్యక్షతన ఫారెస్ట్, పంచాయతీ కార్యదర్శులు,ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అడవుల రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడారు. అడవిలో అగ్ని ప్రమాదం పర్యావరణానికి పెను ప్రమాదమని తెలిపారు. ప్రమాదవశాత్తు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే రక్షణ చర్యలు చేపట్టే విధానాలపై అవగాహన కల్పించారు. పచ్చి కొయ్యలతో మంటలు ఆర్పడం,ఫైర్‌లైన్, బ్లోయర్‌తో మంటలు ఆర్పడం, పెరుగుతున్న మొక్కలను ఫైర్ నుంచి రక్షించడం వంటి చర్యలు చేపట్టాలని వివరించారు. కార్యక్రమంలో ఎంపీఓ విక్రమ్‌కుమార్,సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్, బీట్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కలిగి ఉన్నా.. సరఫరా చేసినా చర్యలు

- కాటారం డీఎస్పీ జి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్



గంజాయి కలిగా ఉన్నా.. సరఫరా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మహాము త్తారం పోలిస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయిని విక్రయి స్తున్న వ్యక్తి అరెస్ట్ అతని వద్ద నుండి 12కిలోల765 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని అన్నారు. భూపాలపల్లి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటు చేయడంలో భాగంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో మంగళవారం బీ హార్ రాష్ట్రానికి చెందిన గణేష్ ఠాకూర్‌ను పట్టుకున్నామ న్నారు. నలంద జిల్లాలో గౌరీ గ్రామంలో ఇతని స్వగ్రామం కాగా గత మూడు సంవత్సరముల నుండి గన్‌పూర్ మం డలం చెల్పూరు గ్రామంలో రైస్ మిల్ నందు గుమాస్తాగా పనిచేస్తూ వచ్చే జీతం డబ్బులు సరిపోక అధిక మొత్తంలో డబ్బు సంపాదించిన ఆశతో విశాఖపట్నం మారుమూల ప్రాంతాల నుండి తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసే వాడన్నారు. ముత్తారం మండలం పరిసర గ్రామాలలో దాని ని ఎక్కువ ధరకు అమ్ముకొనుటకుగాను రాగా అతనిని ముం దస్తు సమాచారంతో అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తన సిబ్బందితో కలిసి యామన్‌పల్లి గ్రామ శివా రులోని చెరువు వద్ద పట్టుకొని, అతని నుండి 12 కిలోల 765 గ్రాముల గంజాయిని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్టు తెలిపారు. ఇంతకుముందు ఇదేవిధంగా గన్‌పూర్ పోలిస్ స్టేషన్‌లో గంజాయి విక్రయిస్తూ పట్టుబడగా కేసు నమోదు చేసి జైలుకు పంపగా బెయిల్‌పై ఇటీవలే బయటికి వచ్చి మరల గంజాయి రవాణా చేయగా పట్టుబడ్డాడని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సీఐ నాగార్జునరావు, సిసిఎస్ ఎస్ఐ భాస్కర రావు, అడవి ముత్తారం ఎస్సై మహేందర్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

జెడ్పీహెచ్ఎస్ కాటాపూర్ ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్

ఈ నెల 21 నుంచి 10వ తరగతి పరీక్షలు

విద్యార్థులను సిద్ధం చేస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ -తాడ్వాయి





కృషి చేస్తున్నాం...

కొన్ని సంవత్సరాలుగా మంచి ఫలితాలు సాధిస్తున్నాం. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి మండల, జిల్లా టాపర్ గా నిలవడం కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తున్నాం. అలాగే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం.

-ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్

లక్ష్యంపై స్పష్టత.. అందుకు అవసరమైన ప్రణాళిక.. పట్టుదల ఉంటే ఈ రంగంలోనైనా విజయం సాధించవచ్చు. అదే స్ఫూర్తిగా విద్యార్థులు సాధన చేయాల్సిందిగా ఉ పాధ్యాయులు సూచిస్తున్నారు. పరీక్షల సమయంలోనే కాకుండా తరగతుల ప్రారంభం నుంచి ఒక ప్రణాళికతో చ దువుకోవాలని అప్పుడు అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని చెబుతున్నారు. ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. పరీక్ష సమయంలో ఒత్తి డిని తట్టుకునేలా తయారు చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలి తాలు సాధించేలా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఈ మేరకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహి స్తూ ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలను తీరుస్తున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో మం డలంలోని కాటాపూర్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో బాలురు 19మంది, బాలికలు 10మంది, మొత్తం 29 మంది విద్యా ర్థులు ఈ సంవత్సరం గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు కాటాపూర్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశా లలో 10/10 జిపిఏతో 100శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా లోనే కాటాపూర్ హై స్కూల్ ప్రథమ స్థానంలో నిలవాలని, ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం మండలంలోనే కాకుండా, జిల్లాలోనే టాపర్‌గా కాటాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నిలవాలని ఆకాంక్షించారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి సింహ వాహన సేవ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొడవటంచ ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు బుచ్చమచార్యులు ఆధ్వర్యంలో సింహ వాహన సేవ ఘనంగా నిర్వహించారు. స్వామివారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలోని మాడవీధుల గుండా ఊరేగించారు. సింహ వాహన సేవను తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఆలయ సిబ్బంది రవి, శ్రవణ్, సుధాకర్, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

తాము చదివిన పాఠశాలలో ప్రస్తుతం పదో తరగతి పరీక్ష రాయనున్న విద్యార్థులకు గ్రామస్తుడు నేరెళ్ల ఓం నారాయణగౌడ్ పరీక్షలకు సంబంధించిన సామగ్రిని అందజేయడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు. టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నేరెళ్ల ఓం నారాయణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. గ్రామానికి మండలానికి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈదూనూరి రమేష్, ఉపాధ్యాయులు ఉప్పుల రవీందర్, అనంతుల రాజు, భుజేంద్ర చారి, సుధాకర్ నాగరాజు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మహాముత్తారం మహిళా అధ్యక్షురాలుగా సుజాత

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంగోతు సుగుణ, రాష్ట్ర కార్యదర్శి పింగిలి జ్యోతి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో మహాముత్తారం మండలం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కీర్తిశేషులు కీర్తీబాయి సహోదరీని దరంసొత్ సుజాతను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, గ్రామ అధ్యక్షురాలు హట్కర్ కవిత లవుద్య లక్ష్మి, ముకులోత్ సంపూర్ణ, పాడియా లక్ష్మి, ముఖులోత్ సుశీల, రజిత,లలిత, సమ్మక్క, సంగీత, నునవత్ రాజునాయక్, ముకులోత్ శ్రీనివాస్‌నాయక్, బోడా బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు. తనకు ఈ అవకాశాన్ని ఇచ్చిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబుకు, రాష్ట్ర, జిల్లా మహిళా మండల విభాగాలకు ధన్యవాదాలు తెలిపారు.

ఇంటర్న్ షిప్ దరఖాస్తులకు ఆహ్వానం

జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్న్ షిప్ కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బుధవారం జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు గడువు మార్చి 31వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసేందుకు 1800 116090 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, నమోదుకు pminternship.mca.gov.in ఆన్లైన్‌లో దరఖాస్తులు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాకు 23 ఇంటర్న్ షిప్స్ కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు 21-24 మధ్య వయస్సు కలిగి ఉండాలని,10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి 13, డిప్లొమో చేసిన వారికి 2 ,ఐటీఐ చేసిన 8 మందికి అవకాశం ఉందని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.5వేల రూపాయలు ఉపకార వేతనం అందచేస్తారని పేర్కొన్నారు.

పదవి విరమణ పొందిన డ్రైవర్‌కు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్లో డ్రైవర్ గా పనిచేస్తున్న తాజుద్దీన్ రిటైర్మెంట్ అయిన సందర్భంగా బుధవారం మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. తాజుద్దీన్ నిజాయితీగా సేవ చేసి అధికారుల వద్ద మంచి పేరు సంపాదించుకున్నారని, ఆయన శేష జీవితం సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

మాజీ సర్పంచుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

- సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్

నవతెలంగాణ-టేకుమట్ల

గ్రామల అభివృద్ధికై, సౌకర్యాలు కల్పించడానికి, అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ, పల్లె ప్రకృతి వనాల నిర్మాణం, స్మశాన వాటికల నిర్మాణం, ప్రజల నీటి సౌకర్యంకై పైపుల లీకేజీ నిర్వహణ కోసం, కాలి పోయిన మోటార్ల కోసం, నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణం కోసం, చెత్త సేకరణకై ట్రాక్టర్లకు డీజిల్ కొనుగోలు కోసం, ఇలా వివిధ రూపాల్లో డబ్బులు వెచ్చించి, అప్పుల బాధలో పడిపోయిన మాజీ సర్పంచులను బైండోవర్ పేరుతో ముందస్తు అరెస్టులు చేయడం తగదని, రాజ్యాంగం హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవు తున్న దశలో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడి కి పిలుపునిచ్చిన నేపథ్యంలో స్థానిక మాజీ సర్పంచులను స్థానిక పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేయడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించా లని డిమాండ్ చేశారు, బైండోవర్ చేసిన వారిలో ఏంపెడు మాజీ సర్పంచ్ కోలిపాక రాజయ్య, దుబ్యాల మాజీ సర్పంచ్ బిలకంటి ఉమేందర్‌రావు, రాఘవరెడ్డిపేట మాజీ సర్పంచ్ చదువు మధుర మహేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు అరెస్ట్


నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలం లోని బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లను బుధవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం సబబు కాదని పెద్దంపల్లి మాజీ సర్పంచ్ పసుల ప్రియాంక రత్నాకర్ అన్నారు. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పంచాయతీ ల పెండింగ్ బిల్లు ల పై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తారని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందస్తుగా గ్రామాలలోని మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేయడం సరైంది కాదని అన్నారు. ఇలాంటి సిగ్గు మాలిన పనులకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో లింగాల మాజీ సర్పంచ్ రాజేశ్వరి, మహేందర్ లు ఉన్నారు.

నాయకత్వ పటిమను అలవర్చుకోవాలి

- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యార్థులు నాయకత్వ పటిమను అలవర్చుకోవాలని కొర్లకుంట ప్రా థమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష తెలిపారు. బుధ వారం మహాముత్తారం మండలంలోని మండల పరిషత్ కొర్లకుంట ప్రాథమికోన్నత పాఠశాల లోని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు శిరీష మాట్లాడుతూ... విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించ డంలో విద్యార్థులకు ఏ విధంగా బోధించాలో వారిని ఎలా క్రమశిక్షణ వంటి అన్ని విషయాల పట్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. విద్యార్థులచే ప్రద ర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ప్రతిభ కనబ రిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు కుసుమ కృష్ణమోహన్, మీన సతీష్ కుమార్, సమ్మయ్య, మౌనిక, స్వాతి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి, విద్యుత్ సమస్య పరిష్కరించాలి

- కలెక్టర్‌కు ఆదివాసీ గిరిజన సంఘం వినతి

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం కేంద్ర సమీపంలో గల మండపాక ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న గుడిసె వాసులకి తాగునీరు,విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకరకు వినతి పత్రం అందజేయడం జరిగింది. సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ మాట్లాడుతూ.. గత సంవత్సరంన్నరకాలం నుంచి గుడిసె వాసులు త్రాగునీరు, కరెంటు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు, చెలిమ నీరే ఆధారంగా వాళ్ళు బ్రతుకు తున్నారని, వేసవి రావడంతో ఎండలు ఎక్కువై చెలిమ నీరు కూడా దొరకక తీవ్రమైన ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. వెంటనే త్రాగు నీరు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను పంపించి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కుర్సం ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యురాలు శాంత కుమారి , పూనెం కష్ణబాబు పాల్గొన్నారు .



ఆనంద్ కుటుంబాన్ని ఆదుకుంటాం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల ఆకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందిన బండి ఆనంద్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆనంద్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని వెంకటకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, సూరపనేని సాయిబాబు, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, మండల అధ్యక్షురాలు మద్దాల నాగమణి, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, రేగుల లక్ష్మణ్, జెట్టి రాజు, ఎండి మాజిత, మిరియాల లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం ఘనపురం గ్రామంలో సమ్మక్క సార్లమ్మ జాతర సందర్భంగా నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 12 13 తేదీలలో నిర్వహించడం జరిగుతుంది. బుధవారం వాలీబాల్ టోర్నమెంట్‌ను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్‌రావు రిబ్బన్ కటింగ్ చేసి క్రీడలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కుర్సం ప్రవీణ్, శాంతకుమారి, పూనెం కిష్టబాబు,నిర్వహణ కమిటీ సభ్యులు ఎట్టి పవన్, బొగ్గం బాబు, చేప అర్జున్, ఎట్టి శివ, పీడీ బొత్స నర్సింహామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా వర్క్ షాప్ లో గల దుర్గామాత ఆలయ 22వ వార్షికోత్సవం బుధవారం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ రంజిత్ ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ దంపతులు ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, సునీత ఆలయ అర్చకులు విష్ణు సమక్షంలో హోమాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

నేటి కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



ఎండుతున్న పంట పొలాలకు నీరు అందించేందుకు గోదావరి జలాలతో చెరువు కుంటలు నింపాలని డిమాండ్‌చేస్తూ నేడు గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించు ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో భూగర్భ జలాలు తగ్గి రైతుల పంటలు ఎండిపోయాయని ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడమే దీనికి కారణమన్నారు. చెరువులు,కుంటలను గోదావరి జలాలతో నింపితే ఈ పరిస్థితి ఏర్పడేది కాదన్నారు. అప్పులుచేసి వేసిన పంటలు ఎండిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు స్పందించడం లేదు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎన్యుమరేషన్ చేయించి ఎండిన ప్రతి ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని, ఇప్పటికైనా గోదావరి జలాలతో చెరువుకుంటలను నింపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నే డు గురువారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కనుకారెడ్డి జిల్లా రైతులకుపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ప్రతి గ్రామానికి గోదావరి జలాలు : కడియం

- సీఎం సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని ప్రతీ గ్రామానికి గోదావరి జలాలు తీసుకువస్తానని, జీడికల్ రామచంద్ర స్వామి చెరువుకు గోదావరి జలాలు తీసుకురావడం అదృష్టగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని నెల్లుట్లలో కేబీఆర్ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల నుండి సీఎం సభకు జన సమీకరణ వివరాలను గ్రామాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం శివునిపల్లిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న నేపథ్యంలో అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేసి సీఎం ఘన స్వాగతం పలకాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు దీలిప్ రెడ్డి, మల్లారెడ్డి, బాబు, నాగేందర్, దామెర నాగరాజు, దేవస్థానం చైర్మన్ మూర్తి, మాజీ ఎంపిటిసి లు భిక్షపతి, మధు, నర్సయ్య, గణపతి, మల్లేశం, నర్సింగ రమేష్, దీకొండ రాజు , బాల రాజు, మోహన్, శ్రీలతరెడ్డి, మండల నాయకులు రాజారవీందర్ రెడ్డి, రాజు, రవి, ఉప్పలయ్య, నర్సింహులు, అశోక్, రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జఫర్‌గడ్

రైతు సమస్యలపై నేడు జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల నాయకులు వడ్లకొండ సుధాకర్ బుధవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందు చూపు లేక వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా ముందస్తుగా ప్రాజెక్టులు నింపి ద్వారా చెరువులు కుంటలు నింపితే భూగర్భ జలాలు పెరిగి పంటలకు సాగునీరు అందే అవకాశం ఉండేది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో వేలల్లో పెట్టుబడులు పెట్టి రైతులు పంట సాగుచేస్తే తీరా చేతికి వచ్చే సమయానికి పంటలకు నీరందక ఎండిపోతుందన్నారు. దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే ప్రభుత్వము అధికారులు స్పందించి ప్రాజెక్టుల ద్వారా చెరువు గుంటలు నింపాలన్నారు. అట్లాగే ఎండిన పంట పొలాలను అధికారుల బందం సర్వే చేసి ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించి రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఉపాధిహామీ నిధులతో నిర్మించనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి జనగామ మండలం పెద్దపహాడ్‌లో బుధవారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన రూ.6 లక్షల ఉపాధిహామీ నిధులతో ఈ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్ యాదవ్, మాజీ సర్పంచ్ గుండె శ్రీలత శ్రీధర్ రెడ్డి, జడల మల్లేష్, మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు, సాదం మధుసూదన్, ముక్కెర యాదగిరి, నామాల బిక్షపతి, జడల మల్లేశం, కొలనుపాక కరుణాకర్, లక్ష్మయ్య, ఉప్పలయ్య, రాంచందరం, లక్ష్మయ్య, శ్రీనివాస్, వెంకన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు, అర్వింద్ గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

దేవాదుల నీటిని విడుదలలో అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నేడు జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు. అధికారుల నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు జిల్లాలోని అన్ని మండలాల రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

జనగామకు సర్దార్ పాపన్న పేరును పెట్టాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బహుజన పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును జనగామ జిల్లాకు పెట్టాలని మాజీ వైస్ ఎంపీపీ, జిల్లా నాయకులు, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాదాత చల్లా సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని తాటికొండ గ్రామంలో బహుజన మేధావుల ఆధ్వర్యంలో గౌడ సంఘం సభ్యుల సారథ్యంలో ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, రాష్ట్ర కమిటీ నాయకులు బాయికాడి ఈశ్వరయ్య హాజరు కాగా వక్తలు మాట్లాడారు. జిల్లాకు పాపన్న పేరును ఖరారు చేయాలని చేస్తున్న పోరాటంలో భాగంగా ముఖ్యులు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లిన తాటికొండ గ్రామస్తులు మాజీ సర్పంచ్ సానాది రాజు, ప్రొఫెసర్ ఉబ్బని బిక్షపతి, బహుజనుల రాష్ట్ర అధ్యక్షులు అక్కనపెల్లి వెంకటేశ్వర్లు పాల్గొనగా ఈనెల 21న కలెక్టరేట్ ముందు జరగబోయే ఒక్కరోజు దీక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు ఐలోని సుధాకర్, బొంగోని యాదగిరిగౌడ్, బూరుగు రవి గౌడ్, పొన్నం శ్రీనివాస్, సిద్దుల సుదర్శన్, ఐలోని మల్లేశం, దేశిని రమేష్, దేశిని సతీష్, దుబ్బాక నాగరాజు, ఉమ్మగోని రాజు, ఉమ్మగోని యాకయ్య, ఐలోని కిరణ్, ఐలోని రాజు, కోరుకొప్పుల మధు, బూరుగు శ్రీను, పొన్నం రాములు, పొన్నం రాజు, మడూరు వెంకటయ్య , ఎడమ శంకరయ్య, చల్లా తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ మేళా జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి

నవతెలంగాణ-లింగాలఘనపురం

యువ ఉత్సవ్ - 2025లో భాగంగా బుధవారం జరిగిన జిల్లా స్థాయి సైన్స్ మేళాలో సోలో విభాగంలో మండలం లోని కుందారం ఉన్నత పాఠశాలకు చెందిన 9వతరగతి విద్యార్థి ఐలోని రిక్విత్ కుమార్ జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతిని సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బిట్ల రవిశంకర్, గైడ్ టీచర్ బి.శ్రీనివాసాచారిని విద్యార్థి రిక్విత్‌ను అభినందించారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : సీఐ

నవతెలంగాణ-పాలకుర్తి

నేరాల నివారణకు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సిరిసన్నగూడెం, వల్మిడి, మల్లంపల్లి క్రాస్ రోడ్ కురుమగూడెం, కంబాలకుంట తండాలను సందర్శించి ఆయా గ్రామస్తులతో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు.

మంగళవారం అర్ధరాత్రి పాలకుర్తి పోలీస్ స్టేషన్ తో పాటు జఫర్గడ్, వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లను సందర్శించి పరిశీలించారు. రాత్రి వేళల్లో పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట



ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని చిన్నరాంచెర్లలో ఇంటింటి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న పరిష్కారం కానటువంటి సమస్యలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇప్పటికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రైతు భరోసా, పంటరుణాలు రాక, మురికి కాలువలు సక్రమంగా లేక, సిసిరోడ్లు పగుళ్లు పట్టి, వీధిలైట్లు సరిగా లేవన్నారు. ప్రధానంగా గ్రామంలో వేసిన వరి పంటలు ఎండిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకుని గ్రామ సమస్యలను పరిష్కరించాలని లేనిచో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు అన్నెబోయిన రాజు, పర్వతం నర్సింలు, గ్రామ శాఖ కార్యదర్శి బుర్రి సుధాకర్, పార్టీ సభ్యులు గుడికందుల నాగరాజు, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అనధికార లే అవుట్ ప్లాట్లు, అనధికార లే అవుట్ లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఈనెల 31లోపు క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. జిల్లాలో లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్నవారు రుసుం చెల్లించి, రాయితీని పొందుతూ, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని మునిసిపల్ కార్యాలయం, అలాగే రఘునాథపల్లి మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు రుసుం చెల్లించిన దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్‌లు జారీ చేయడం జరుగుతోందని వివరించారు. మిగిలిన దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువు లోపు రుసుం చెల్లించాలన్నారు. స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్నిఏర్పాట్లు చేశామని, ఎల్ఆర్ఎస్ రుసుములు చెల్లించిన వారికి స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేస్తున్నామన్నారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులందరికి ఫోన్‌కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా మునిసిపల్ సిబ్బంది ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఆస్తిపన్ను గురించి మాట్లాడుతూ ప్రతి రోజు రూ.8 లక్షల నుంచి రూ.10లక్షల వరకు ఆస్తి పన్నులు వసూలు చేయాలని, పన్ను ఎగవేతదారులపై రెవెన్యూ రికవరీయాక్ట్-1864 ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఇప్పటివరకు మున్సిపల్ పరిధిలో 113 మందికి నోటీసులు జారీ చేశారని వెల్లడించారు.

కలెక్టరేట్‌లో అవగాహనా సహాయ కేంద్రం ....

కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు ఎల్ఆర్ఎస్ పై దరఖాస్తుదారులకు సమాచారం అందించి ఈనెల 31లోపు 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, మార్చి 31 లోపు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు. సందేహాల నివత్తికి జిల్లా సమీకత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయకేంద్రం నంబర్ 9948 187334, జనగామ పురపాలక సహాయ కేంద్రం నంబర్ 897820 7205 లలో సంప్రదించవచ్చని తెలియజేస్తున్నారు.

తప్పుడు కేసులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణిచివేయలేరు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

తప్పుడు కేసులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణిచివేయలేరని, అమరుల త్యాగాలతో ఉద్యమాలు మరింత ముందుకు పోతాయని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి కనకారెడ్డి అన్నారు. జనగామ పట్టణ కేంద్రంలోని ఏసిరెడ్డి నగర్‌లో 2021 ఆగస్టు 28న అమరజీవి ఏసీరెడ్డి నరసింహారెడ్డి సంస్మరణ సభ సందర్భంగా నాటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హయాంలో సీపీఐ(ఎం) నాయకులతోపాటు ప్రజాసంఘాలకు చెందిన 17 మందిపై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు విషయంలో బుధవారం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ కోర్టు వరంగల్ కు హాజరయ్యారు. ఎలాంటి సాక్షాధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేయగా సీపీఐ(ఎం), ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ ఆనాడు అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సీపీఐ(ఎం) ఎదుగుదలను, పోరాటాలు, ఉద్యమాలను అణిచివేయాలని కుట్రపూరితంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు అక్రమంగా తనతోపాటు మరో 16 మందిపై పెట్టించారన్నారు. నాలుగేళ్లపాటు కొనసాగినా విచారణలో సరియైన సాక్షాధారాలు లేనందున హనుమకొండలోని ఉమ్మడి జిల్లా జిల్లా కోర్టు కేసును కొట్టివేసింది అని తెలిపారు. సీపీఐ(ఎం) జనగామ జిల్లాలో పోరాటాలు, రైతాంగ పోరాటాలు, స్థానిక సమస్యలపై అనేక సంవత్సరాలుగా పట్టణంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు రాస్తారోకోలు ధర్నాలు భారీ ర్యాలీలో సభలు నిర్వహించి ప్రజల్లోకి వెళుతుందన్నారు. సీపీఐ(ఎం) ఎదుగుదలను అణిచివేయాలని చూసిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆశ అడియాశలయ్యాయన్నారు. జనగామలో తానే అడ్రస్ లేకుండా పోయాడని గుర్తు చేశారు. కమ్యూనిస్టులను అణిచివేయాలని చూస్తే అది ఎవరి తరం కాదని, కమ్యూనిస్టులు కేసులకు, జైలుకు, నిర్బంధాలకు భయపడరని పునరుద్ఘాటించారు. అమరుల త్యాగాలు, పోరాటాలతో జనగామ ప్రాంతంలో సీపీఐ(ఎం) ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయి ప్రజా సమస్యల పరిష్కారంలో అగ్రభాగాన సీపీఐ(ఎం) ఉంటుందన్నారు. కేసు వాదించిన సీనియర్ న్యాయవాది ఎన్నాంశెట్టి వేణుగోపాల్ రావుకి ఈ సందర్భంగా సీపీఐ(ఎం), ప్రజా సంఘాల నాయకులు కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, మారుబోయిన మల్లయ్య, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, బూడిది అంజమ్మ, వడ్డేపల్లి బ్లెస్సింగ్‌టన్, గుంటిపెల్లి బాలరాజు, పల్లెర్ల శంకర్, చీర రజిత, బిట్ల లచ్చమ్మ, మేడ నరసింహులు, గుండె విజేందర్, మంద నరసింహులు, కొత్తపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

చట్టాల అమలులో ప్రభుత్వాలు విఫలం : ఐద్వా

నవతెలంగాణ-జఫర్‌గడ్



చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతుండడంతో మహిళలపై దాడులను రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని వెంటనే అరికట్టాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.షబానా అన్నారు. ఐద్వా 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని తమ్మడపల్లి (జి)లో ఐద్వా జెండాను షబానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 1981 మార్చి 12న చెన్నై నగరంలో ఏర్పడిందన్నారు. సంఘం ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడంలో అగ్ర భాగాన నిలబడిందని వివరించారు. మహిళలని చైతన్యం చేయడంలో అనునిత్యం మహిళలకు అందుబాటులో ఉంటూ మహిళా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించి అనేక విజయాలను సాధించిన చరిత్ర అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అన్నారు. మహిళలపై జరుగుతున్న హింస,దాడులు,అత్యాచారాలు ,హత్యలు పెరిగిపోతున్నాయని నేరస్తులకు కఠిన శిక్షలు వేయడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయడంలేదని లేదని గత నెలరోజుల క్రితం రఘునాథ్ పల్లి మండలంలో ఆరుసంవత్సరాల చిన్నారిపై అత్యాచారం జరగడం అంతర్జాతీయ దినోత్సవం రోజున జగిత్యాల జిల్లాలో ఆశవర్కర్‌పై హత్యాచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులకు కొమ్ము కాస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.

మణిపూర్‌లో మహిళలను వివస్త్రాలను చేసి రోడ్డుపై ఊరేగించారని సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇంత జరిగినా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించడం లేదని విమర్శించారు. బాలికలకు ఉచిత విద్యా, ఉచితవైద్యం అందించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. అంగన్వాడీ, ఆశా, ఉపాధి కూలీ తదితర శ్రామిక మహిళలకు శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని విమర్శించారు.మహిళా సాధికారత సమానత్వం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు రాపర్తి రజిత ,రాపర్తి నీలమ్మ, చేనురు రాజమ్మ, పసుపు నాటి లక్ష్మి, పిట్టల నాగలక్ష్మి, పల్లె లక్ష్మి, కొంతంఎలేంద్ర, బక్క పిచ్చమ్మ, చొప్పరి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూర్ లో వైభవంగా బుగులు వెంకటేశ్వరుని కల్యాణం





నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం శ్రీ బుగులు వెంకటేశ్వరుడి కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవంగా జరిగింది. ఆలయకమిటీ తరపున స్వామి వారికి ఆలయ చైర్మన్ దంపతులు పొట్లపల్లి కిరణ్మయి, శ్రీధర్‌బాబుతోపాటుగా ఆర్డీఓ డీఎస్ వెంకన్న, ఆలయ కార్యనిర్వహణ అధికారి లక్ష్మీప్రసన్న, ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తంతి వాయిద్యాలు, సత్యాలతో సంప్రదాయంగా కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. చిల్పూర్ గుట్ట బుగులు క్షేత్రం గోవింద నామస్మరణతో మార్మోగింది. వేద పండితులు ఘనంగా నిర్వహించిన లోకనాయకుడు వెంకటేశ్వరుడి కళ్యాణం ఆద్యంతం,ఆధ్యాత్మిక ప్రభంజనంలో ముంచెత్తాయి. శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కల్యాణ వేడుకను భక్తులందరూ తిలకించి పులకించి, పునీతులయ్యారు. ఎమ్మెల్యే కడియం మాట్లా డుతూ రెండో తిరుపతి పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న చిల్పూర్ గుట్ట మరింత అభివద్ధి చెందాలని సీఎం రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్తాననిఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక ఆలయాలఅభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తూ, అర్చకులకు సైతం అరుదైన గౌరవాన్ని అందించిన ఏకైక ప్రభుత్వమని అన్నారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం సంతోషకరమన్నారు. ప్రజలపై దేవుని చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలుసుఖసంతోషాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, రంగాచార్యులు, లక్ష్మీనర్సింహ చార్యులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు గోలి రాజశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేష్, ఎనగందుల రత్నాకర్‌రెడ్డి, చల్లా వెంకటరమణాదేవి, పుల్యాల నారాయణరెడ్డి, మోతే మహేష్, తాళ్లపల్లి బుచ్చయ్య, కొలిపాక రాజు, చెట్యారి రవి, పులికాసి రాజయ్య, ఎడమఅశోక్, ఆలయ సిబ్బంది రమేష్, వీర న్న తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణం కల్పించాలి

- ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రశాంత వాతావరణన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. బుధవారం, జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ పాఠశాల /కళాశాలలో జరుగుతోన్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులను సందర్శించి, పరీక్ష జరుగుతోన్న విధానాన్ని పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు? ఎంతమంది గైర్హాజరయ్యారనే వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలోఆర్డీఓ గోపీరామ్, డీఐఈఓ జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టు చేస్తారా : ఎర్రబెల్లి

- పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లకు సంఘీభావం

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామ పంచయతీల అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు అడిగితే మాజీ సర్పంచ్ లను అరెస్టు చేస్తారా అని మాజీ మత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులనువెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచులు చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడంతో అరెస్టును నిరసిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం అరెస్ట్ అయిన మాజీ సర్పంచులకు సంఘీభావం తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు జరుపుల మోజీబాలునాయక్, ధారావత్ బాలు నాయక్, భూక్య యాకూబ్ నాయక్, నకిర్త యాకయ్య, కల్వల భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, సొసైటీ వైస్‌చైర్మన్ కారుపోతుల వేణు, కృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కందిపప్పు సరఫరాకు టెండర్ల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా మహిళా శిశుసంక్షేమం, దివ్యంగులు వయోవద్దుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 695 అంగన్ వాడి కేంద్రములకు కంది పప్పు సరఫరా కొరకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్స్ బుధవారం తెలిపారు. జిల్లాలోని జనగామ, కొడకండ్ల, స్టేషన్ ఘనపూర్ ఐసిడియస్ ప్రాజెక్టుల పరిధిలో గల 695 అంగన్‌వాడీ కేంద్రాల వద్దకు 2025 ఏప్రిల్ నుండి 2026 వరకు కందిపప్పుకిలో లామినేటెడ్ ప్యాకెట్లతో బయోమెట్రిక్ ద్వారా నేరుగా కేంద్రాలవద్దకు సరఫరా చేయుటకు, రవాణా ఛార్జీలు, జీఎస్టి కలుపుకొని కందిపప్పు సరఫరాచేయుటకు ఆసక్తి గల సంస్థల, సరఫరా దారుల నుండి కొటేషన్స్‌కోరారు. సంబంధిత కొటేషన్స్‌ను జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో ఈనెల 17లోపు అందించాలన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దర్దేపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్కు రాజు ఇటీవలే మృతి చెందడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజు మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్, పుస్కూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, గణపురం సురేష్ పాల్గొన్నారు.

లింగాలఘణపురం : మండలంలోని వనపర్తి గ్రామానికి చెందిన పల్లాటి యాదయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం అందించారు. ఈ పరామర్శలో గైని ప్రవీణ్, మన్నే యాదవరెడ్డి, పోకల కుమారస్వామి, గట్టి గొప్పల వెంకటరెడ్డి, వంగ వెంకటేశ్వర్లు, మడుపు మధు, కానుగంటి అంజయ్య, కానుగట్టి విజేందర్, సుంచు భాష, పానుగంటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిల్టర్‌బెడ్‌కు మరమ్మతుకు విరాళం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పడమటి కేశవపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఫిల్టర్‌బెడ్ మరమ్మతుకు గురికావడంతో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని హెచ్ఎం విజయ కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యనాథ్‌కు తెలపడంతో రూ.14వేలతో ఫిల్టర్‌బెడ్‌ను రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

కృషి పట్టుదలతోనే విజయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

అంకితభావంతో కూడిన కృషి, పట్టుదలతో అలుపెరగని పోరాటం చేసి గ్రూప్-1లో 467 మార్కులు, గ్రూప్-2లో రాష్ట్రస్థాయి 8వ ర్యాంక్ సాధించిన బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన చిమ్ముల రాజశేఖర్‌రెడ్డిని ఆయన స్నేహితులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్‌మాదిగ, మండల మాజీ కో-ఆప్షన్ మెంబర్ షబ్బీర్ అహ్మద్, ఎస్ఎస్ ప్లానర్స్ బచ్చన్నపేట యజమాని సద్దాం హుస్సేన్‌లు సన్మానించి అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న దీక్షలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో విడుదల చేస్తున్న ఉద్యోగ పరీక్ష ఫలితాలు వాయిదా వేయాలని, విడుదల చేసిన ఫలితాలకు కూడా వర్తించేలా ఆర్డినెన్స్ చేసి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన నిరవధిక నిరాహార దీక్షలు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్ మాదిగ, ఏదునూరి వీరన్న, ప్యాటనరేష్ మాదిగ, రాగళ్ల ఎల్లేష్, గట్టగళ్ల బిక్షపతి పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
మహబూబాబాద్
గురువారం మార్చి 13, 2025

ప్రపంచ దేశాలకు గాంధీ మార్గం అనుసరణీయం

● డీఈఓ డాక్టర్ రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద

గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి సిద్ధాంతాలు ప్రపంచ దేశాలకే అనుసరణీయం అని డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నెలరోజుల కార్యక్రమాల గాంధీ సిద్ధాంతాల కరపత్రాలు, బ్రోచర్లను జిల్లా విద్యాశాఖ అధికారి ఎ రవీందర్ రెడ్డి, గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1930లో గుజరాత్ రాష్ట్రంలోని సబర్మతి ఆశ్రమం నుండి మార్చి - 12న మొదలై దండి వరకు 24 రోజుల పాటు జరిగిన ఉప్పు సత్యాగ్రహం మార్చ్ నే దండి మార్చ్‌గా భారతదేశ చరిత్రలో స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో కీలక ఘట్టంగా పేర్కొంటారని తెలిపారు. మార్టిన్ లూథర్ కింగ్, ఐన్ స్టీన్, బరాక్ ఓ, దలైలామా వంటి ప్రముఖులు గాంధీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవకు పాటుపడ్డారని అన్నారు. ఉన్నత సాంస్కృతిక, ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన భారతదేశంతో ఆత్మహత్యలు, నిరక్షరాస్యత, అవినీతిలో ముందంజలో ఉండటం సిగ్గుచేటని అన్నారు. ఈతరుణంలో విద్యార్థులను జాగృం చేయాల్సిన సామాజిక బాధ్యతను గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ తీసుకుంటుందని తెలిపారు. గాంధీజీ సిద్ధాంతాలను ప్రచారం చేయడం కోసం దండి స్మారక దినోత్సవం రోజు నెల రోజులు జిల్లా వ్యాప్తంగా ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏడి రాజేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, జిసిడిఓ విజయ కుమారి, ఏసీజీఈ మందుల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల్ని గుర్తించింది కాంగ్రెస్ పార్టీయే

● మలిదశ తెలంగాణ ఉద్యమనేత శంతన్ రామరాజు



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్టంలో ఉద్యమకారులను గుర్తించింది కాంగ్రెస్ పార్టీయే అని మలిదశ తెలంగాణ ఉద్యమనేత శంతన్ రామరాజు అన్నారు. బుధవారం మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ బి మురళీనాయక్‌ను ఆయన కలిసి వినతిపత్రం అందజేశాడు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఉద్యమకారులు ఆందోళన చెందొద్దని త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని అని హామీనిచ్చినట్టు శంతన్ రామరాజు తెలిపారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారి భవిష్యత్తుకు భరోసా ఇచ్చే బాధ్యతను రేవంత్ సర్కార్ ఎప్పుడో తీసుకుందని అన్నారు. తమకిచ్చిన హామీలకై ఆందోళన వ్యక్తంచేస్తున్న ఉద్యమకారులు గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో జరిగిన అవమా నాలు చీత్కరింపులు గుర్తు చేసుకోవాలన్నాడు. ప్రస్తుత ఎమ్మెల్సీ సీట్లలో సైతం ఉద్యమకారులకే పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై యుద్ధం చేస్తూ అన్ని వర్గాల ప్రజలకోసం అహర్నిశలు కృషిచేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్ ఆధ్వర్యంలో ఉద్యమ కారులకు న్యాయం జరుగుతుందన్నాడు.

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తనిఖీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బొద్దుగొండ క్లస్టర్ రైతు వేదికను మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లస్టర్ పరిధిలోని పలు రికార్డులను పరిశీలించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్ శ్రీనివాస్‌రావ్‌నాయక్, మండల అధికారి ఎండీ అబ్దుల్‌మాలిక్, బొద్దుగొండ క్లస్టర్ వ్యవసాయ విస్తారణ అధికారీ మనోజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంతో అదనపు ఆదాయం : డాక్టర్ సునీత



నవతెలంగాణ-గూడూరు

నేషనల్ బి బోర్డ్ ఆర్థిక సహకారంతో శాస్త్రీయ తేనెటీగల పెంపకం తో అదనపు ఆదాయం పొందవచ్చని డాక్టర్ సునీత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఉద్యాన పంటలైన నువ్వులు, ఆవాలు, కుసుమ కంది, పొలాల్లో తినెటీగల పెట్టెలను అమర్చి లాభాలను పొందవచ్చన్నారు. తేనెటీగలను పెంచి ఆదాయం పొంది తద్వారా వినియోగదారులకు స్థానికం గా తక్కువ ధరకు స్వచ్ఛమైన తేనె దొరుకుతుందని తెలిపారు. తేనెటీగలు అంతరించిపోకుండా పరీక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ హైద రాబాద్ అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం హెడ్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి రజనీకాంత్, గూడూరు డివిజన్ అటవీ మండల అధికారి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఏడిఏ అజ్మీరా శ్రీనివా స్‌రావు, మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్, ఏఈవోలు పాల్గొన్నారు.

పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు

● తహసిల్దార్ డీ సైదులు



నవతెలంగాణ-మరిపెడ

పట్టుదల ఉంటే ఎలాంటి పరీక్షలలో నైనా విజయం సాధించవచ్చునని మరిపెడ తహసిల్దార్ డీ సైదులు అన్నారు. ఇటీవల వెలువరించిన గ్రూపు 2 ఫలితాలల్లో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల తాసిల్దార్ కార్యాల యంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అజ్మీర శ్రీకాంత్ 553వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం తాసిల్దార్ సైదులు శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్‌ఐ ఆర్ శరత్‌చంద్ర, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని శ్రీ వివేకవర్థిని హై స్కూల్ విద్యార్థులు బుధవారం క్షేత్ర పర్యటనలో భాగంగా మల్యాల లోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన 8 , 9వ తరగతి విద్యార్థులను క్షేత్ర ప్రదర్శనకు తీసుకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యా ర్థులకు పాఠ్యపుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని మాత్రమే ఇవ్వకుండా క్షేత్ర పర్యటన ద్వారా ప్రత్యక్ష అనుభవంతో ఎక్కువ విజ్ఞానాన్ని పొందుతారన్నారు. కృషి విజ్ఞాన కేంద్రంతోపాటు హార్టికల్చర్ సెంటర్‌ను విద్యార్థులు సందర్శించడం జరిగింది. విద్యార్థులు శాస్త్రవేత్తలను తమ సందేహాలను అడిగి నివత్తి చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ మాలతి, క్రాంతి కుమార్, ఉపాధ్యాయులు మహమ్మద్ అఫీజ్, సుభాష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ప్రచారం



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని అధ్యాపక బృందం బుధవారం ప్రచారం నిర్వహించారు. స్థానిక ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సౌకర్యాలను వివరిస్తూ విద్యార్థులకు కర పత్రాలను పంపిణీ చేశారు. కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఎస్ ఈటీ, ఎస్ఈటి, పీహెచ్డీతో అర్హత అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, టీఎస్‌కెసి ద్వారా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు, కంప్యూటర్ శిక్షణ ఉంటుందన్నారు. అర్హత ఉన్న విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్‌లు, డిజిటల్ తరగతి గదులు, హాస్టల్ సౌకర్యం, ఎన్ఎస్ఎస్ ద్వారా ఉత్తమ వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, విశాలమైన ఆట స్థలం,నైపుణ్యాల గుర్తింపు,విశ్వవిద్యాలయం స్థాయిలో వచ్చిన గుర్తింపు తదితరాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవీంద్రా రెడ్డి, సునీల్, వాల్య లూనావత్, శ్రీని వాస్, సోము సుజాత, విజయ్, కిరణ్మయి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 30శాం నిధులు కేటాయించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు



నవతెలంగాణ-మహబూబాబాద్

రాబోయే తెలంగాణ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్యదర్శి గందసిరి జ్యోతి బసు,పట్ల మధు డిమాండ్ చేశారు. బుధవారం మహబుబాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం వల్ల విద్యార్థులకు స్కాలర్షిప్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్, జిల్లా నాయకులు మురళి,కళ్యాణ్ , వంశీ, అరుణ్, మహేష్ వినోద్ పాల్గొన్నారు.

జిల్లాలో ముమ్మరంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన లే అవుట్ల క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ జిల్లాలో వేగంగా కొనసాగుతుందని, ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఉంటే 25శాతం సబ్సిడీతో ఎల్ఆర్ఎస్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలోని మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ పరిధిలలో ఎల్ఆర్ఎస్, ఫీజు చెల్లించిన లబ్ధిదారులకు ప్రొసి డింగ్ కాపీని మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, నోముల రవీందర్, అందజేశారు. తొర్రూరు, డోర్నకల్, గ్రామపంచాయతీ పరిధి లలో ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి లబ్ధిదారులు ప్రొసిడింగ్ కాపీలను పొందుతున్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్‌సింగ్, డోర్నకల్ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్, వివిధ అభివృద్ధి పనులు, కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. అన్ని వసతి గృహాల్లో క్రమం తప్పకుండా మెనూ ప్రకారం డైట్‌ను అందించాలని సూచించారు. ఇప్పటికే ఎల్ఆర్ఎస్ కట్టిన వారికి ప్రత్యేక హెల్ప్ డెస్కుల ద్వారా సమాచారం అందించి ఈ పథకం వినియోగించుకోవడానికి తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో ప్రత్యేక బందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోవాలని సూచించారు.

ఫార్మసిస్టులది ముఖ్యపాత్ర : డీఎంహెచ్ఓ జి మురళీధర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫార్మసిస్ట్‌లు ముఖ్య పాత్ర పోషిస్తారని డీఎంహెచ్ఓ డాక్టర్ జి మురళీధర్ కొనియాడారు. ఎనిమీయ ముక్తి భారత్ లో భాగంగా బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాకలోని ఐఎంఏ సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న ఫార్మసిస్టులందరికీ మందుల పంపిణీ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ మాట్లాడుతూ మందులు ఎక్స్పైరీ కాకుండా చూసుకోవాలని, మందుల ఇండెంట్, మూడు నెలల ముందుగానే సెంట్రల్ డ్రగ్ స్టోర్స్‌కి లెటర్ పెట్టాలని అన్నారు. మందుల డోసుల వివరాలను, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎనీమియా ఉన్న గర్భిణీ స్త్రీలకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను పంపిణీ చేయాలని అన్నారు. ఆరు నెలల నుండి 59 నెలల పిల్లలకు ఐఎఫ్ఎ సిరప్, ఐదు సంవత్సరాల నుండి 9 సంవత్సరాల పిల్లలకు ఐఎఫ్ఏ పింక్ కలర్ టాబ్లెట్లని, 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఐఎఫ్ఏ నీలం రంగు టాబ్లెట్స్‌ని ఏడాది పొడవునా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రా మ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, శిక్షకులు ఇన్చార్జి డీపీహె చ్ఎన్ఓ మంగమ్మ, ఫార్మసిస్ట్ రామారావు సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డీఈఓ అరుణ్, జిల్లాలోని ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం : మాజీ మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మకల్, అవుతాపురం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన ఎల్లారెడ్డి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, బోయినపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీను తో కలిసి పాల్గొన్నారు. ఈ సంర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. సాగునీరు అందక రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాగా ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కేతిరెడ్డి దీపికా సోమ నరసింహారెడ్డి, పోలకొండ కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎర్రబెల్లి దయాకర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువా తో ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, పార్టీ నాయకులు గంగాధర్, సమ్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

13న సంయుక్త కిసాన్ మోర్చా ధర్నా

● అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-బయ్యారం

సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మార్చి 13న హైదరాబాద్ లో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ సర్కార్ రైతాంగానికి లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల మూడు నల్ల చట్టాలను ఉపసం హరిం చుకున్నట్లు ప్రకటించి మరోసారి దొడ్డిదారిన నూతన జాతీయ మార్కెటింగ్ వ్యవసాయ విధానం పేరుతో రైతాంగానికి వ్యవసాయాన్ని దూరం చేసే విధానాలను తీవ్రతరం చేస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు బడా వ్యాపార వేత్తలకు కట్టబెట్టే విధానాలను కొనసాగిస్తుందని అన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరిస్తానని లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించ లేదన్నారు. రైతాంగ, కార్మిక, ప్రజా ఉద్యమాలను అణిచివేయుటకు కుటిల ప్రయత్నాలు కొనసాగిస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న 4 లేబర్ కోడ్స్ వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం, ట్రేడ్ యూనియన్ హక్కుల వంటి హామీలను రద్దు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం : తుడుందెబ్బ

నవతెలంగాణ-గూడూరు

అక్రమ అరెస్టులు ఖండిస్తున్నామని, అన్యాయంగా అరెస్టు చేసిన వారిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని, లేదంటే తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి చేస్తామని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ అన్నారు. బుధవారం గూడూరు మండలంలో కొమురం భీమ్ కాలనీలో బొల్లి సారయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సుధాకర్ హాజరై మాట్లాడుతూ నిజనిర్ధారణ చేయకుండా అమాయక ఆదివాసి ప్రజలను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. టైగర్ జోన్ పేరిట ఆదివాసి గ్రామాలను తరలించే కుట్రలు అపాలని, లేదంటే ఆదివాసీల ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని రింగారిట్ గ్రామంలో గత వారం రోజుల కిందట గ్రామ పటేల్ కోవ జంగు కోవ రామును అడవి నరికారనే నెపంతో అక్రమంగా అరెస్ట్ చేసినట్టు చెప్పారు. వారిని వెంటనే విడుదల చేయాలని అన్నారు. టైగర్ జోన్ ఓపెన్ క్యాస్టల పేరిట ఆదివాసి గ్రామాలను తరలించే కుట్ర చేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే అదివాసులు ఊరుకోరని అన్నారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర పడిగ నాగేశ్వరరావు, జిల్లా జేఏసీ చైర్మన్ కొట్టెం ముఖర్జీ దొర, మంగయ్య, మల్లేష్, నాగేష్, సునీల్, రాజు, సురేష్, సురేందర్, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

● వికాస్ తరంగిణి వ్యవస్థాపకులు గీతారెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 15న వికాస తరంగిణి తొర్రురశాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ క్యాంప్ పరీక్షలు నిర్వహించనున్నట్టు వికాస తరంగిణి వ్యవస్థాపకులు కుందూరు గీతారెడ్డి ప్రకటనలో తెలిపారు. 30ఏండ్లు పైబడిన వారికి క్యాన్సర్ పరీక్షలు చేస్తారని, ప్రతి ఒక్క మహిళ ముందు జాగ్రత్తల కోసం పరీక్షలు చేసుకోవాలన్నారు. రొమ్ము కాన్సర్, గర్భాశయ, అండాశయ తదితర వైద్య సేవలు, పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. స్థానిక లయన్స్ క్లబ్ సేవ భవనంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూకల శ్రీనివాస్‌రెడ్డికి ఘన నివాళి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల వాస్తవ్యులు పిసిసి సభ్యులు నూకల శ్రీనివాసరెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహ బూబాద్ ఎంపీ బలరాంనాయక్‌తో కలిసి శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని హైదరా బాద్‌లో పరామర్శించారు. ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. వారి ఇంటికి వెళ్లి వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల శ్రీరం గారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వారి వెంట మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన బొలెరో వాహనం

● ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- మరిపెడ

బొలెరో బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్రయగాలయ్యాయి. ఈ సంఘటన మరిపెడ మండల కేంద్రంలోని మధ్య పెట్రోల్ బంక్ (శ్రీరామ సర్వీస్ సెంటర్) వద్ద వరంగల్-ఖమ్మం హైవేపై బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. వరంగల్కు చెందిన నరేందర్, కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు బైక్పై మరిపెడ మండల కేంద్రంలోని మధ్య పెట్రోల్ బంక్లోకి క్రాస్ అవుతున్నారు. ఈ క్రమంలో ఓ బోలెరో వాహనం హై స్పీడ్తో వరంగల్ నుంచి ఖమ్మం వైపుగా వెలుతు క్రాస్ అవుతున్న బైక్‌ను ఢీకొట్టింది. బైక్ పై ప్రయాణిస్తున్న నరేందర్, కుమార్ ఇద్దరికి తీవ్రగాలైయ్యాయి. మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ఎదురెదురుగా ఢీకొన్న బైక్‌లు

● యువతికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-గార్ల

ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువతికి తీవ్ర గాయమైన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గార్ల వైపు నుండి శేరిపురం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం పూమ్య తండా మార్గంలో ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం రెండు ఢీకొని ద్విచక్ర వాహనదారురాలైన శేరిపురం గ్రామానికి చెందిన లావుడ్య కవితా అనే యువతికి తీవ్ర గాయం కాగా స్థానికులు ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

పెళ్ళి బంధంతో ఒక్కటైన మూగ జంట



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రం లోని వర్తక సంఘం భవనంలో బుధవారం మూగ జంటకు కుటుంబ సభ్యులు, బంధువులు అంగరంగవైభవంగా వివాహాన్ని జరిపించారు. మండల కేంద్రానికి చెందిన సంగు నాగేంద్ర పవన్ కుమార్-ఉమావతి దంపతుల కుమారుడు సంగు అశ్విన్ సాయి అనే మూగ యువకుడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లాలో బలుసుతిప్పా గ్రామానికి చెందిన కోప్పాడి సత్యనారాయణ-రామోజీ దంపతుల కుమార్తె కొప్పాడి బుజ్జి అనే మూగ యువతిని వివాహం చేసుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. మ్యాట్రిమోనీ ద్వారా పరిచయమై తల్లితండ్రులను, కుటుంబ సభ్యులను ఒప్పించి వివాహం చేసుకున్నారు. ఈ వివాహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, పలు జిల్లాలలోని మూగ యువతీ, యువకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



'ప్రగతి' కంటి వైద్య శిబిరం అభినందనీయం

● నరసింహులపేట తహసీల్దార్ పి నాగరాజు

నవతెలంగాణ-మరిపెడ

ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని నరసింహులపేట మండల తహసీల్దార్ పి నాగరాజు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పి నాగరాజు, ఎంపీడీఓ యాకయ్య, ఎస్సై మాలోత్ సురేష్, ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్, మాజీ జడ్పీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ, పల్లె దవాఖాన ఆఫీసర్ అన్వేష్ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముప్పై ఏండ్లుగా ప్రగతి సేవా సమితి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరంలో 92 మందికి పరీక్షలు చేయగా 42 మందిని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి, ఫైనాన్స్ మేనేజర్ రాజ్ కుమార్, క్యాంప్ నిర్వహణ మరియు తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాకవెంకన్న, మహబూబాబాద్ క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, మండల కో ఆర్డినేటర్‌లు దుడ్డేల సుష్మిత, జినక సువార్త, కో ఆర్డినేటర్ బర్పటి రాధ, ప్రగతి సొసైటీ మాజీ అధ్యక్షురాలు పుప్పాల ఉమాదేవి, ఐకెపి సిబ్బంది సత్యనారాయణ, మల్సూర్, సమ్మయ్య, నర్సయ్య, భీముడు,ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశ వర్కర్‌లు వెంకటలక్ష్మి, జ్యోతి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమంలో ముందుండాలి

● కాంగ్రెస్ యువనేత నూకల అభినవ్ రెడ్డి

నవతెలంగాణ -మరిపెడ

గుడికి వచ్చినవారు సేవా కార్యక్రమంలో పాల్గొనాలని, భక్తుల ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువ నేత నూకల అభినవ్ రెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ (బంగ్లా) మున్సిపాలిటీ పరిధిలో గల హరహర పుత్ర అయ్యప్ప స్వామి శివాలయం టెంపుల్ లో గల అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రామ్ లాల్, గుడి కమిటీ చైర్మన్ దుబ్బాక లక్ష్మారెడ్డి, అల్వాల ఉపేందర్, ధారావత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుడికి గోపా నాయకుల పరామర్శ



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని సోమారం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు రావుల దామోదర్‌గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి కాలు విరిగింది. బుధవారం గోపా సంఘం నాయకులు ఆయనను పరామర్శించారు. గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తాటి చెట్టు నుంచి పడిన గీత కార్మికులను ఎక్స్‌గ్రేసియా ఇచ్చి ఆదుకోవాలన్నారు. అంగవైకల్యం చెంది ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. తాటి కల్లు అమ్ముకొని జీవించే గీత కార్మికులకు ఆర్థిక సహాయం, కాటమయ్య రక్షణ కవచాలు కూడా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర గౌడ సంఘం తొర్రూరు అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్, గౌడ సహకార పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు రావుల సదానందం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన బూర్గుల సైదులు గతంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ తన కాలును కొట్టివేశారు. దీంతో ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. ఈ తరుణంలో గతంలో అతనితో పని చేసిన రామన్నగూడెం గ్రామానికి చెందిన స్నేహితులు అతని కుటుంబ అవసరాల కోసం ఆర్థికసాయం బుధవారం అందించారు. గాండ్ల సుధాకర్, ఆకుల వెంకన్న, కనుక ఉపేందర్, ఆకుతోట సురేష్ ఆర్థిక సాయం అదించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-మహబూబాబాద్

హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ శిక్షణా సంస్థ ద్వారా బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో బిసి విద్యార్థులకు ఒక నెల పాటు నాన్ రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపివి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ప్రైవేటు బ్యాంకుల్లో ప్లేస్ మెంట్ కల్పిస్తారని ఆయన తెలిపారు. డిగ్రీ పూర్తయిన 26 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈనెల 15వతేదీ నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు దరఖాస్తులను www.tgbcstudycircle.cgg.gov.in ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో 1.50లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలలోపు ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆన్ లైన్ ద్వారా పరీక్ష ఉంటుందని, పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా (30) మందిని ఎంపిక చేస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు 040-29303130 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఇసుక పాలసీని పునరుద్ధరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ- ఇనుగుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీని పునరుద్ధరించి ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా తెలంగాణలో కూడా ఇల్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుక సప్లై చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీఐటీయూ అనుబంధ రంగం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దుంపల రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత నెల 15 రోజుల నుండి ఇసుక రవాణాను రద్దు పరచడంలో ఇంటి నిర్మాణాలు ఆగిపోవడంతో పనులు లేక బిల్డింగ్ రంగం కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిల్డింగ్ రంగం పైనే ఆధారపడి జీవిస్తున్న అనేకమంది కార్మికులు పనులు లేక వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇసుక పాలసీ రాకముందు టన్ను రూ.1000కి దొరికేదని ఇప్పుడు రూ.2000 పెట్టినా టన్ను ఇసుక దొరకటం లేదని అన్నారు.గత ఆరు నెలలుగా వెల్ఫేర్ బోర్డు ఆన్లైన్ నిలిచిపోయిందని తక్షణమే వెల్ఫేర్ బోర్డు ఆన్లైన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఈనెల 20న కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాను బిల్డింగ్ రంగం కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తేపు శ్రీనివాస్, ఆవుల వెంకన్న, ఉప్పలయ్య, మెట్టపల్లి మహేష్, కొనగంటి హరిబాబు, మిట్టపల్లి అశోక్ ,నరసయ్య , శంకరయ్య ,మూల్క భాను , ఎస్కే అమీర్, అనిల్ , పేశెట్టి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.